



# ఫ్రీహోల్డ్‌లో అసైన్డ్..

# 1045.09 ఎకరాలు

- ఆ భూములను 22-ఏలో చేర్చాలని ఆదేశాలు
- నిబంధనలకు విరుద్ధంగా జరిగిన రిజిస్ట్రేషన్ల రద్దు
- తప్పు చేసిన ఉద్యోగులపై చర్యలకు ప్రభుత్వ నిర్ణయం
- పునః పరిశీలన చేసి అప్‌డేట్ చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు

గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా వందల ఎకరాలను ఫ్రీహోల్డ్ చేశారు. ఇష్టం వచ్చినట్లుగా ఆయా భూములను రిజిస్ట్రేషన్లు చేసేశారు. 2023వ సంవత్సరానికి 20 ఏళ్ల క్రితం అసైన్‌మెంట్ చేసిన భూములను ఫ్రీహోల్డ్ చేయాలని అప్పటి వైసీపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే దీని వెనక దురుద్దేశం ఉన్నట్లు అప్పట్లోనే ఆరోపణలు వచ్చాయి. ఆ ఉత్తర్వులు ఆధారంగా గుంటూరు జిల్లాలో 1623.85, పల్నాడు జిల్లాలో 31,897.32, బాపట్ల జిల్లాలో 13,839.04 ఎకరాల భూమిని ఫ్రీహోల్డ్ చేశారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఫ్రీహోల్డ్ భూములపై విచారణ జరిపించింది. దీంతో వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలు వెలుగు చూశాయి. గుంటూరు జిల్లాలో 53.56, పల్నాడులో 138.75, బాపట్ల జిల్లాలో 852.78 ఎకరాల భూమి అసైన్‌మెంట్ భూమి అని తేల్చారు. విలేజ్ సర్వీసు ఇనాం భూములు బాపట్ల జిల్లాలో 668.02, పల్నాడులో 2.13, చుక్కల భూములు పల్నాడులో 107.76 ఎకరాలు, షరతుగల పట్టా భూములు గుంటూరులో 2.83 ఎకరాలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ ప్రభుత్వం చేసిన ఫ్రీ హోల్డ్ భూములను పునః పరిశీలన చేయించింది. బాపట్లలో 40.38 ఎకరాలు, పల్నాడులో 90.93 ఎకరాలు నిబంధనలకు లోబడి రిజిస్ట్రేషన్లు జరిగాయి. గుంటూరులో 38.24 ఎకరాలకు రిజిస్ట్రేషన్లు చేయగా అందులో 11.02 ఎకరాలు నిబంధనలకు విరుద్ధంగా చేశారని గుర్తించారు. ఈ నేపథ్యంలో జిల్లాస్థాయి కమిటీలు ప్రతీ ఒక్క కేసుని పునః పరిశీలన చేసి ఆన్‌లైన్‌లో డేటాని అప్‌డేట్ చేయాల్సిందిగా రెవెన్యూశాఖ మూడు జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. అలానే పునః పరిశీలన అనంతరం కేసుల వారీగా ఆర్డర్స్ జారీ చేయాలని సూచించింది. జీవో, నిబంధనలకు లోబడి ఉన్నవి జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్‌కు నివేదించాలని సూచించింది. వీటి రిజిస్ట్రేషన్లపై ఉన్న నిషేధాన్ని ఉపసంహరించాలని రిజిస్ట్రేషన్ శాఖ ఐజీని ఆదేశించింది. కాగా ఏవైతే నిబంధనలకు విరుద్ధంగా జరిగాయో వాటిని 22-ఏ జాబితాలో తిరిగి చేర్చాలని, అలానే రిజిస్ట్రేషన్లు జరిగిన వాటి పట్టాలను రద్దు చేయాలని సూచించింది. నిబంధనలకు విరుద్ధంగా ఫ్రీహోల్డ్ చేసిన రెవెన్యూ ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలకు ఆదేశించింది. దీంతో మూడు జిల్లాల రెవెన్యూ అధికారులు హడలిపోతున్నారు. దీంతో అప్పట్లో తప్పిదాలకు పాల్పడిన రెవెన్యూ ఉద్యోగుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.


# టీడీఆర్ బాండ్లపై.. విజిలెన్స్

టీడీఆర్ బాండ్లు.. నకిలీ చలానాలు.. ఇష్టం వచ్చినట్లుగా భవనాలకు ప్లాన్ల మంజూరు.. ఇదీ గత ఐదేళ్లుగా మున్సిపాలిటీల్లో జరిగిన అక్రమాలు. ఐదేళ్ల వైసీపీ హయాంలో ఆ పార్టీ నేతలు.. మున్సిపల్ అధికారులు కుమ్మక్కయ్యారు. టీడీఆర్ పేరుతో రూ.కోట్లు దోచేశారు. వైసీపీ నేతలు ఆదేశాలు జారీ చేయగా.. అధికారులు ఇష్టం వచ్చినట్లుగా టీడీఆర్ బాండ్లు జారీ చేశారు. మున్సిపాలిటీల్లో అధికారులు అడ్డగోలుగా ప్లాన్లు మంజూరు చేసిన ఘటనలు కూడా ఉన్నాయి. మొత్తం మీద మున్సిపల్ ఆదాయాలను హరించేసిన నేతలు, అధికారులు ఆ మొత్తాలను పంచుకుని జేబుల్లో వేసుకున్నారు. ఈ వ్యవహారాలు అప్పట్లోనే వెలుగుచూసినా నాటి పాలకులు, అధికారులు పట్టించుకోకుండా అక్రమాలకు సహకరించారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం టీడీఆర్ కుంభకోణాలపై విచారణకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో రెండు రోజులుగా ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని రెండు నగరపాలకసంస్థలు, 14 మున్సిపాలిటీల్లో విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. అధికారులు బృందాలుగా ఏర్పడి కార్యాలయాల్లో రికార్డులను పరిశీలిస్తూ గతంలో జరిగిన అక్రమాలపై ఆధారాలు సేకరిస్తున్నారు.

- మున్సిపాలిటీల్లో అధికారుల తనిఖీలు
- రెండు కార్పొరేషన్లు, 14 మున్సిపాలిటీలపై దర్యాప్తు
- బృందాలుగా ఏర్పడి రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు
- ఐదేళ్లలో జారీ చేసిన బాండ్లు, ప్లాన్ల ఫీజుల వివరాల సేకరణ
- గుంటూరులో గతంలో వెలుగు చూసిన రూ.300 కోట్ల కుంభకోణం
- నకిలీ చలానాలు, అడ్డగోలుగా టీడీఆర్ బాండ్లతో దోపిడీకి యత్నం
- నాడు వైసీపీ నాయకులు, టౌన్ ప్లానింగ్ అధికారి కుమ్మక్కు




గుంటూరు జిల్లా : గుంటూరు కార్పొరేషన్, తాడేపల్లి- మంగళగిరి కార్పొరేషన్, తెనాలి, పొన్నూరు.
బాపట్ల జిల్లా : బాపట్ల, రేపల్లె.
పల్నాడు జిల్లా: చిలకలూరిపేట, నరసరావుపేట, సత్తెనపల్లి, వినుకొండ, మాచర్ల, పిడుగురాళ్ల, దాచేపల్లి



గుంటూరు కార్పొరేషన్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): కార్పొరేషన్లు, 14 మున్సిపాలిటీల్లో టీడీఆర్ బాండ్లు, నకిలీ చలానాలు వైసీపీ ఐదేళ్ల పాలనలో ఇష్టం వచ్చినట్లు జారీ అయ్యాయి. గుంటూరు, తాడేపల్లి- మంగళగిరి నగర పాలక సంస్థలతో పాటు గుంటూరు జిల్లా పరిధిలోని తెనాలి, పొన్నూరు, బాపట్ల జిల్లా పరిధిలోని బాపట్ల, రేపల్లె, పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట, నరసరావుపేట, సత్తెనపల్లి, వినుకొండ, మాచర్ల, పిడుగురాళ్ల, దాచేపల్లి మున్సిపాలిటీల్లో పెద్దఎత్తున అక్రమాలు జరిగినట్లు కూటమి ప్రభుత్వం నిర్ధారించింది. ఈ క్రమంలో టీడీఆర్, నకిలీ చలానాల కుంభకోణాలపై రాష్ట్ర ప్రభుత్వం, పురపాలక శాఖ మంత్రి డాక్టర్ నారాయణ విచారణకు ఆదేశించారు. దీంతో మున్సిపాలిటీల వారీగా విజిలెన్స్ అధికారులు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపడుతున్నారు. ఐదేళ్ల నుంచి ఆయా నగర పాలక సంస్థలు, మున్సిపాలిటీల్లో జారీ అయిన టీడీఆర్ బాండ్లు, బిల్డింగ్ ప్లాన్ అప్రువల్స్‌లో చెల్లించిన ఫీజులు, వాటి వివరాలను సమగ్రంగా సేకరిస్తున్నారు. ఆయా మున్సిపాలిటీల్లో వైసీపీ హయాంలో అధికారులు అడ్డగోలుగా ప్లాన్లు మంజూరు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అనేక భవనాలకు ఫీజులు సక్రమంగా చెల్లించకుండానే నిర్మాణాలు చేపట్టారు. భవన నిర్మాణాలకు సంబంధించి మున్సిపాలిటీలకు (మిగతా 8వ పేజీలో)



# ఎట్టకేలకు.. ఎన్‌వోసీ

- కొలిక్కివచ్చిన అమరావతి అసైన్డ్ సమస్య
- 3,139 మంది రైతుల భూములకు విముక్తి
- రైతులకు సర్టిఫికెట్లు ఇచ్చిన కలెక్టర్, సీఐడీ
- మెజారిటీ రైతులకు అందిన రాజధాని కౌలు బకాయి





గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి కోసం భూములిచ్చిన అసైన్డ్ రైతుల సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. వైసీపీ హయాంలో సీఐడీ దర్యాప్తు పేరుతో అనర్హత బారిన పడిన 3,139 మంది రైతుల భూములకు ఎట్టకేలకు విముక్తి లభించింది. కేటగిరి-4 పరిధిలోని 440 మంది రైతుల భూములు మినహా మిగిలిన రైతుల భూములు సీఐడీ విచారణ నుంచి విముక్తి పొందాయి. దీంతో రైతుల కౌలు సమస్య కూడా ఒక కొలిక్కి వచ్చినట్లే కనిపిస్తోంది. అసైన్డ్ రైతుల భూములపై విచారణ పూర్తి చేసిన సీఐడీ అధికారులు, కలెక్టర్ సీఆర్డీఏకు నో అబ్జక్షన్ సర్టిఫికెట్లు ఇచ్చారు. దీంతో రెండున్నర వేల మందికి పైగా రైతులకు మూడేళ్లుగా అనుభవిస్తున్న నరకం నుంచి విముక్తి లభించింది. వారిలో ఇప్పటికే చాలా మందికి కౌలు అందగా, మిగిలినవారికి కూడా త్వరలో కౌలు అందనుంది.

## వేధించిన వైసీపీ సర్కార్

అమరావతి కోసం 3,139 మంది అసైన్డ్ రైతులు 2,689.14 ఎకరాల భూములు ఇచ్చారు. ఈ భూములపై గత వైసీపీ సీఐడీ విచారణ చేపట్టి భూములను నాట్ ట్యాలీడ్ జాబితాలో పెట్టింది. మూడేళ్లుగా వారికి కౌలు అందకుండా చేసింది. దీంతో అసైన్డ్ రైతులు నరకం చూశారు. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం తక్షణ ప్రాతిపదికన అసైన్డ్ భూముల సమస్యపై దృష్టి సారించింది. కేటగిరీ-4లోని అసైన్డ్ రైతుల భూములు మినహా మిగిలిన రైతుల సమస్యలు అన్నీ పరిష్కరించింది. భూములిచ్చిన అసైన్డ్ రైతులను ఆరు కేటగిరీలుగా గుర్తించి అప్పటి టీడీపీ ప్రభుత్వం చట్టబద్ధమైన కౌలు, ప్రయోజనాలు కల్పించింది. అయితే గత వైసీపీ ప్రభుత్వం 1, 2, 3 కేటగిరీల భూములపై సీఐడీ కేసులు నమోదు చేసి కౌలు, నివాస, వాణిజ్య ప్లాట్ల రిజిస్ట్రేషన్లు నిలిపేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక వాటిపై విచారణ బాధ్యతను గుంటూరు కలెక్టర్‌కు అప్పగించింది. కలెక్టర్ విచారణ జరిపి నివేదికను సీఐడీ అధికారులకు పునః పరిశీలన నిమిత్తం పంపగా తొలి విడతలో 1,234 మంది రైతులకు విముక్తి లభించింది. రెండో విడతలో మరో 609 మంది రైతులకు అర్హత లభించింది. నాట్ ట్యాలీడ్ జాబితాలోని 5, 6 కేటగిరీల రైతుల పొలాలపై కూడా విచారణ జరపగా 484 మంది రైతులకు అర్హత లభించింది. కాగా 1,2,3 కేటగిరీలకు చెందిన అర్హత కలిగిన 380 మంది రైతుల వివరాలను పరిశీలించాక వారిలో కొందరికి విముక్తి లభించింది. దాదాపు 50 మంది భూముల వివరాలు సరిపోలలేదు. వాటితోపాటు కేటగిరి-4లోని 440 మందికి చెందిన 290.27 ఎకరాల భూములకు సంబంధించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ల్యాండ్ పూలింగ్ విధానాన్ని ప్రోత్సహించిన అప్పటి టీడీపీ ప్రభుత్వం కేటగిరి- 4లోని అసైన్డ్ రైతులకు కూడా ల్యాండ్ పూలింగ్‌లో భూములను ఇచ్చేందుకు అవకాశం కల్పిస్తూ జీవో తీసుకురాగా, వైసీపీ ప్రభుత్వం మూడేళ్ల క్రితం ఆ జీవోను రద్దు చేసింది. దీనిపై ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటేనే ఆ భూములకు విముక్తి లభిస్తుంది.

## జూనియర్ కళాశాలల్లో.. నిబంధనలకు తూట్లు

- ఒకచోట అనుమతి తీసుకుని మరొక చోట తరగతులు
- నోటీసులతో సరిపెడుతున్న ఇంటర్‌బోర్డు.... క్షేత్రస్థాయిలో తనిఖీలేవీ!
- నోటీసులు ఇచ్చి జరిమానా విధించినా తీరుమారని వైనం
- ప్రభుత్వానికి వివిధ ఫీజుల రూపంలో భారీ గండి
- ముంచుకొస్తున్న పరీక్షలు...... విద్యార్థులకు అగచాట్లు తప్పేనా?




ఇంటర్‌బోర్డు కార్యాలయం

గుంటూరు(విద్య),డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): కళాశాల నిర్వహించేది ఒకచోట, అడ్రసు మరో చోట..... తీరా అడ్రసులో కళాశాల గురించి వాకబు చేస్తే అక్కడ కళాశాల ఎప్పుడో ఎత్తివేశారని సమాధానం వస్తుంది. ఒక్కోసారి అక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు కళాశాల మారినట్లు ధ్రువీకరించుకోవాల్సిన దుస్థితి ఇంటర్‌బోర్డులో నెలకొంది. ఇలా ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో ఇంటర్ బోర్డు నిబంధనలకు తూట్లు పొడిచి ఇష్టారాజ్యంగా కళాశాలల్ని నిర్వహిస్తున్నా బోర్డు అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయి. గతంలో ఇలా నిబంధనలు తుంగలో తొక్కిన 15 కార్పొరేట్, ప్రైవేటు కళాశాలల్ని గుర్తించిన ఇంటర్ బోర్డు భారీ జరిమానా విధించినా యాజమాన్యాల్లో మార్పు రావడం లేదు. ఇప్పటికే పరీక్షల షెడ్యూల్ విడుదలైనా ఇంటర్ బోర్డు అధికారులు మేలుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఉమ్మడి జిల్లా పరిధిలో ప్రభుత్వ, ఎయిడెడ్, కాంపోజిట్, ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలు దాదాపు 360 వరకు ఉన్నాయి. ఆయా కళాశాలల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం 48,386 మంది, ద్వితీయ సంవత్సరం 49,390 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. ఇందులో సింహభాగం ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కళాశాలల్లోనే విద్యార్థులు చదువుతున్నారు. ప్రారంభంలో ఇష్టారాజ్యంగా అడ్మిషన్లు చేయడం తరువాత విద్యార్థుల్ని తమ ఇష్టం వచ్చినట్లు అనుమతి లేని ప్రాంతాలకు తరలించడం ఏటా పరిపాటిగా మారింది. రెండు సంవత్సరాల ఇంటర్ బోర్డు అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఇందులో అనేక కళాశాలలు (మిగతా 8వ పేజీలో)

# గోరంట్ల వాటర్ ప్లాంట్‌కు మోక్షమెప్పుడో?

- వివిధ దశల్లో తాగునీటి పథకం పనులు
- మరో రూ.5 కోట్లు వెచ్చిస్తే అందుబాటులోకి
- ఆరు నెలల్లో పూర్తి చేస్తామని కూటమి నేతల హామీ
- పనుల పూర్తిపై నేటి సమావేశంలో కౌన్సిల్ దృష్టి సారిస్తుందా?

గుంటూరు, గుంటూరు(కార్పొరేషన్), డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఏళ్లు గడుస్తున్నాయి.. నేతలు హామీలు ఇస్తున్నారు.. గుంటూరు నగరంలో లక్షలాది మంది ప్రజలు దాహార్తితో అల్లాడిపోతున్నారు. లక్ష కుటుంబాలకు తాగునీరు అందించాలని అమృత్ పథకం రెండో దశలో గోరంట్ల కొండమీద 6 లక్షల లీటర్ల సామర్థ్యంతో నీటి ట్యాంక్ నిర్మించేందుకు 2017లో ఎంపీ గల్లా జయదేవ్, కేంద్రమంత్రి ఎం.వెంకయ్యనాయుడు చొరవతో 33.53 కోట్లు కేటాయించారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా 4.01 కోట్లు పెండింగులో ఉంది. 15 శాతం పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ క్రమంలో నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఏఐఐబీ ద్వారా మరో రూ.103 కోట్లు కేటాయించారు. ఈ నిధు లతో నగర శివారు గ్రామాల్లో 7 ఓవర్ హెడ్‌ట్యాంకులు నిర్మించి, రెండు తాగునీటి చెరువులు తవ్వించాలి. నీటిని శుద్ధి చేసి వాటర్ ప్లాంటుకు తరలించేందుకు తక్కెళ్ల పాడు వద్ద వాటర్ ట్రీట్మెంట్ ప్లాంటును నిర్మించాలి. గోరంట్ల ట్యాంకు నుంచి పైపులైన్లు వేయాలి. కాగా ఈ పనులన్నీ వివిధ దశల్లో ఉన్నాయి. గోరంట్ల ట్యాంకు నుంచి పైప్‌లైన్లు, పంప్‌హౌస్, ఫిల్టర్ బెడ్లు ఏర్పాటు చేస్తే తాగునీటి పథకం అందుబాటులోకి వస్తుంది. ఇందుకోసం రూ.5 కోట్లు ఖర్చు చేస్తే సరిపోతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. గోరంట్లలోని తాగు నీటి ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే విలీన గ్రామాలతో పాటు పశ్చిమ నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలకు తాగునీటి అవసరాలు తీరుతాయి. ఈ నేపథ్యంలో గత ఎన్నికల సమయంలో కూటమి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, ప్రత్తిపాడు, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థులు అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపు గోరంట్ల వాటర్ ప్లాంటును అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. వారు చెప్పిన ఆరునెలల గడువు పూర్తయింది కానీ, ప్రాజెక్టు మాత్రం ప్రజలకు అందుబాటులోకి రాలేదు. ఈ పరిస్థితుల్లో శుక్రవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో గోరంట్ల ప్లాంట్ పెండింగ్ పనులపై చర్చించి, తగిన నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని నగరవాసులు కోరుకుంటున్నారు.



గోరంట్ల ట్యాంకు వద్ద చేస్తున్న పైపులైన్ పనులు

## గ్రీన్‌గ్రేస్ నిర్మాణాలపై చర్యలేవి?

పొన్నూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి అంబటి మురళి నగర పరిధిలోని పట్టాభిపురంలో నిర్మించిన గ్రీన్‌గ్రేస్ భవన సముదాయం అక్రమమని అధికారులు తేల్చారు. అయితే దీనిపై చర్యల విషయంలో అధికా రులు మీనమేషాలు లెక్కిస్తున్నారన్న ఆరోపణలు న్నాయి. శుక్రవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో ఈ అంశం చర్చకు రానున్నట్లు సమాచారం. గ్రీన్‌గ్రేస్‌పై చర్యలు తీసుకోవాలని టీడీపీ కార్పొరేటర్లు పట్టుపట్ట నున్నారు. నగరంలో అనేక సమస్యలపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు ప్రశ్నించనున్నారు. మొత్తం 361 అంశాలతో అధికారులు అజెండాను సిద్ధం చేశారు. ఇక నగరపాలక సంస్థలో అడ్డగోలుగా ఔట్‌సోర్సింగ్ విధానంలో చేపట్టిన 154 మంది ఉద్యోగుల నియామ కాలపై గత కొంత కాలంగా సభ్యులు ప్రశ్నిస్తున్నా అధికా రుల నుంచి స మాధానాలు లేవు. విజయవాడ బుడ మేరు బాధితులకు గుంటూరు కార్పొరేషన్ చెల్లించిన సుమారు రూ.9.30 కోట్లపైనా కౌన్సిల్‌లో చర్చ జరగనుంది.




మీ పట్టణంలోనే ఉంటూ నెలకు 20 వేలు ఆపైన సంపాదించే అద్భుతమైన అవకాశం

సేల్స్ రంగంలో రాణించాలనుకునే వారికి ఆంధ్రజ్యోతి మంచి అవకాశం కల్పిస్తోంది మీరు చేయవలసినదల్లా ఆంధ్రజ్యోతి దినపత్రికకు చందాదారులను చేర్పించటమే

ఆసక్తి ఉత్సాహము గల అభ్యర్థులకు సేల్స్ రంగములో మెళకువలు నేర్పించి తగిన శిక్షణ ఇవ్వబడును.

- బుక్ చేసిన కాపీ ఒక్కింటికి రూ.200/-ల చొప్పున ఇన్సెంటివ్ ఇవ్వబడును.
- ప్రతి ఒక్కరు నెలకు సుమారు రూ. 20,000/- పైన ఆదాయం పొందే అవకాశం కలదు.

అర్హతలు : 19-35 సంవత్సరాల యువకులకు ఇది ప్రత్యేకం. తెలుగులో అనర్గళంగా మాట్లాడగలగాలి. విద్యార్హత : 10వ తరగతి ఆపై...

VACANCIES

6 - గుంటూరు సిటి - 97036 18725
2 - తెనాలి - 9985411202
3 - నరసరావుపేట - 9985411206
4 - పిడుగురాళ్ళ - 9390905725

ఆసక్తిగలవారు పై ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

సర్క్యులేషన్ మేనేజర్, గుంటూరు. 99854 11214

## వర్సిటీలో అంతర్ కళాశాల క్రికెట్ పోటీలు ప్రారంభం


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం

పెదకాకాని, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణంలో అంతర కళాశాల క్రీడా పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం ప్రారంభించారు. రేపల్లెలోని సాధన డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలకు యూనివర్సిటీ పరిధిలో ఉన్న 23 కళాశాలల జట్లు పాల్గొన్నాయని ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్య సింహాచలం మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు ఆటవిడుపుగా క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు. వ్యాయామ విద్య డైరెక్టర్ పి.పి.ఎస్ పాల్ కుమార్ మాట్లాడుతూ యూనివర్సిటీలో అధునాతన సౌకర్యాలని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలని సూచించారు. ఫార్మసీ కళాశాల వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన క్రికెట్ గ్రౌండ్‌ను రిజిస్ట్రార్ సింహాచలం ప్రారంభించారు. ఈ నెల 30 వరకు జరిగే ఈ పోటీలలో మొదటి రోజు విజేతలను ప్రకటించారు. పీఏఎస్ పెదనందిపాడు ఆర్ట్స్ కళాశాలపై ఏఎన్‌యూ ఇంజనీరింగ్ కళాశాల, జేకేసీ కళాశాలపై ఏఎన్యూ సైన్స్ కళాశాల, ముప్పాళ్ళ ధనలక్ష్మి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలపై నాగార్జునసాగర్‌లోని ఏపీఆర్ డీసీ కళాశాల, మాచర్లలోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాలపై విజ్ఞాన్ డిగ్రీ కళాశాల గెలుపొందాయని పేర్కొన్నారు.

## దాచేపల్లి, మాచవరం ఎంపీడీవోలు రిలీవ్

గుంటూరు సిటీ, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): దాచేపల్లి, మాచవరం మండలాల్లో పనిచేస్తున్న ఎంపీడీవోలను జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి బసు విధుల నుంచి రిలీవ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ రద్దు అయిన తరువాత అక్కడ పనిచేస్తున్న అధికారులను వివిధ శాఖలకు కేటాయించారు. అందులో భాగంగా ఉమ్మడి జిల్లాకు కేటాయించిన పి. శ్రీనివాసరావ ను మాచవరం ఎంపీడీవోగా, పి.రామకృష్ణను దాచేపల్లి ఎంపీడీవోగా నియమిస్తూ ఆగస్టు 22న జడ్పీ సీఈవో ఆదేశాలు జారీ చేశారు. ఈ ఇరువురు అధికారులు విధుల్లో చేరిన తర్వాత జీతభత్యాల చెల్లింపుల్లో ఉన్న వ్యత్యాసాలను సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 12న ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పును వెలువరించింది. తీర్పు నేపథ్యంలో పంచాయతీ రాజ్ కమిషనర్ సదరు ఎంపీడీవోలను రిలీవ్ చేయాలని, ఆర్థిక శాఖలో రిపోర్ట్ చేయాలని కమిషనర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.


**బహిరంగ ప్రకటన**

గుంటూరు సిటీ, చంద్రమౌళి నగర్ 1/2వ లైను కాపురస్తులు **కొండవీటి అరుణ్ ప్రశాంత్,** S/o. శ్రీనివాసరావు వారి సంజాయిషీ పొంది మీకు తెలియజేయునది.

గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, రావెల గ్రామ కాపురస్తులు అయిన **వేములపల్లి శ్రీదేవి W/o. నరసింహారావు** వారి తండ్రి గారు అయిన **మూలుపూరి శేషగిరిరావు** గారి కుమారుడు **మూలుపూరి శివహనుమంతరావు** గారు ది. **13.10.2008** ద.నెం. **5539/2008** గిఫ్ట్ దస్తావేజు ద్వారా దరిమిల ది. **27.10.2008,** ద.నెం. **5831/2008** సవరణ దస్తావేజు పొంది, రావెల గ్రామంలో డి.నెం. 228/బి, య. **1.40** సెంట్లు వారి స్వాధీన హక్కు భుక్తములో ఉండి నా క్లయింటు విక్రయించుటకు కరారు పడియున్నారు. కావున సదరు పైన తెలిపిన ఆస్తి **వేములపల్లి శ్రీదేవి W/o. నరసింహారావు** నా క్లయింట్ విక్రయించుచున్నంతలో ఏవరికైన, ఏవిధమైన అభ్యంతరములు, ఆక్షేపములు ఉన్న యెడల ఈ ప్రకటన వెల్లడిన వారం రోజుల లోపల ఈ దిగువ చిరునామాకు తెలియపరచుము.

మట్టుపల్లి వెంకట సుబ్బారావు, అడ్వకేట్, శ్రీమట్టుపల్లి కాంప్లెక్స్, అరండల్‌పేట 9/1వలైను, గుంటూరు. ఫోన్ నెం: **9396999958.**






**ఉద్యోగావకాశాలు**

➡ ప్రముఖ కూల్‌డ్రింక్ కంపెనీలో గుంటూరు మరియు పల్నాడు జిల్లాలో మార్కెటింగ్ చేయుటకు యువతి, యువకులు కావలెను. Cell : 9121469383
AJG-203288

➡ గుంటూరు ఆటోనగర్‌లోని ప్రముఖ పెట్రోల్ బంకు నందు పార్ట్ టైమ్, ఫుల్ టైమ్ పంపు బాయ్స్ / గరల్స్ కావలెను. సంప్ర॥ 7799689889, 8074546302.
AJG-203749

➡ తెనాలిలోని ప్రముఖ సంస్థలో కంప్యూటర్ నందు అనుభవం కలిగిన M/F కావలెను. సొంత ల్యాప్ టాప్ కలిగి ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి సెల్: 6305491323, 9985982838.
AJG-203852

➡ గుంటూరు సిటీలోని ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. సంప్రదించండి సెల్ : 93465 24553.
AJG-203747

➡ Tele Calling Work చేయుటకు గుంటూరు ఆఫీసు నందు వివాహిత స్త్రీలు Apply చేసుకొనగలరు. విద్యార్హత:- ఇంటర్ పాస్, సంప్ర: ✆ 89198 68927
AJB-1060

**CHANGE OF NAME**

➡ I, Nimmagadda Ramesh Babu (Old Name) S/o Hari Chandra Prasad Nimmagadda R/o Flat No.403, Ramesh Grand Apts 2nd Line Rajendranagar South, Guntur A.P. Have Changed My Name As Nimmagadda Veera Ramesh Babu (New Name) For all purpose.
AJH-002817

**అద్దెకు**

➡ Shop / Office 13/2 Arundalpet, Guntur, 2nd Floor, 500 Sft. Phone : 9849674315
AJH-1260

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
**99854 03281**
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

**రియల్ ఎస్టేట్**

**బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్**

➡ మీ సొంత స్థలంలో మీకు నచ్చిన విధంగా చదరపు అడుగు రేటు ప్రకారం తీసుకొని పూర్తి కాంట్రాక్ట్ పద్ధతిలో గవర్నమెంట్ ఉద్యోగులకు మరియు బిజీ వ్యాపారులకు అన్ని రకాల కన్‌స్ట్రక్షన్ చేయబడును. వివరాలకు గుంటూరు. సెల్ : 93907 05477.
RK-2463

**FLAT FOR SALE**

➡ గుంటూరు సిటీలోని ఇన్నర్ రింగ్‌రోడ్డులో YSR బొమ్మ దగ్గర 3000 sq.f తో అన్ని వసతులతో అపార్ట్‌మెంట్‌లో డ్యూప్లెక్స్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర॥ 93941 13848.
AJG-203746

➡ గుంటూరు శారదకాలనీ, ఆర్చిసెంటర్ 2BHK, 100% వాస్తు, ఫ్లాటు అమ్మబడును. లోన్ సౌకర్యం కలదు. డైరెక్ట్ పార్టీ సంప్రదించండి : Ph : 94400 75666.
RK-2464

**గోల్డ్ ఫైనాన్స్**

**బంగారం కొనబడును**


➡ బంగారం కొనబడును, బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర: 83338 33368
AJB -225425

**పాఠకులకు ముఖ్య గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి



**సదా మీ సేవలో**



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

| | |
|---|---|
| గుంటూరు 1 టౌన్ | - 97036 18725 |
| గుంటూరు 2 టౌన్ | - 99854 01056 |
| తెనాలి | - 99854 11202 |
| నరసరావుపేట | - 99854 11206 |
| బాపట్ల | - 99663 35084 |
| పిడుగురాళ్ళ | - 93909 05725 |
| మంగళగిరి | - 93986 73618 |
| అమరావతి | - 95027 86195 |
| పొన్నూరు | - 97042 99094 |
| రేపల్లె | - 99854 12254 |
| చిలకలూరిపేట | - 98852 71281 |
| వినుకొండ | - 99662 50266 |
| మాచర్ల | - 88861 19952 |
| సత్తెనపల్లి | - 91103 23914 |
| ప్రత్తిపాడు | - 63004 34285 |

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు, మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్


# సహకార అక్రమార్కులకు అరదండాలు

- 72 మంది ప్రభుత్వ అధికారులపై క్రిమినల్ చర్యలు
- గుంటూరు జీడీసీసీపై సహకార సంఘాల కమిషనర్ కొరడా


గుంటూరు జీడీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయం

గుంటూరు సిటీ, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో సహకార సంఘాలను కొల్లగొట్టిన వారిపై చర్యలకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర సహకార సంఘాల కమిషనర్, రిజిస్ట్రార్ గుంటూరు జీడీసీసీ అక్రమాలపై కన్నెర్ర చేశారు. గురువారం 'ఆంధ్రజ్యోతి'లో 'అందరి సహకారంతో అక్రమాలు' అనే శీర్షికతో ప్రచురితమైన కథనంపై రాష్ట్ర సహకార సంఘాల కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు చర్యలు చేపట్టారు. కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని వైసీపీ నేతలు కాజేసేందుకు సహకరించిన 72 మంది అధికారులపై సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా సహకార అధికారి వీరాచారి గురువారం వెల్లడించారు. వారిలో 20 మంది ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సీఈవోలు, 22 మంది జీడీసీసీ బ్యాంకు సిబ్బంది, 9 మంది రెవెన్యూ అధికారులు, 21 మంది సహకార శాఖ అధికారులు ఉన్నట్లు ఆయన తెలిపారు. వీరితో పాటు మొత్తం కుంభకోణంలో పాత్రధారులుగా ఉన్న 184 బినామీ రైతులు, 65 మంది సంఘ పాలకవర్గ సభ్యులపై కూడా కేసులు పెట్టనున్నట్లు తెలిపారు. గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలో ఉన్న 17 సహకార సంఘాల్లో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు రావటంతో విచారణ చేపట్టినట్లు తెలిపారు. విచారణలో రూ. 1067.97 లక్షలు రుణాల పేరుతో దారిమళ్లించినట్లు తేలిందని పేర్కొన్నారు. అధికారులు అక్రమార్కులకు అడుగడుగునా సహకరించినట్లు తేలటంతో వారిపై క్రిమినల్, సివిల్ చర్యలకు ఉపక్రమించామని తెలిపారు. ఆయా అధికారులపై క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకుంటునట్లు సహకార అధికారి వీరాచారి అన్నారు. అదేవిధంగా ఈ నెల 18న 'ఆంధ్రజ్యోతి' మెయిన్ లో 'సహకార సంఘాల్లో రూ.425 కోట్లు గల్లంతు' అనే శీర్షికతో ప్రచురితమైన కథనంపై కూడా రాష్ట్ర అధికారుల ఆదేశాలు మేరకు విచారణ చేపట్టామని వీరాచారి తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలో ఉన్న 167 సహకార సంఘాలు, 42 జీడీసీసీ బ్యాంకు శాఖల్లో ఈ విచారణ జరుగుతుందని ఆయన తెలిపారు.

### వేరే జిల్లాలు వెళ్లేందుకు ప్రయత్నాలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

జీడీసీసీ రుణాల మంజూరు వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న కొందరు అధికారులు వేరే జిల్లాలకు బదిలీ అయ్యేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉన్నత స్థాయిలో ప్రయత్నం జరుపుతున్నట్టు సమాచారం. ఇక్కడ నుంచి వెళ్లిపోతే విచారణ బాధలు తగ్గుతాయన్న ఆలోచనతో ఉన్నట్లు తెలిసింది. రుణాల మంజూరులో అక్రమాలకు పాల్పడిన జీడీసీసీ మేనేజర్‌లు, అసిస్టెంట్ మేనేజర్‌లు, సూపర్ వైజర్లను కాపాడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నవంబరు 6వ తేదీన హైకోర్టు సదరు ఉద్యోగులకు వ్యతిరేకంగా తీర్పు వెలువరించింది. సివిల్, క్రిమినల్ చర్యలు నిలువరించాలని కోరుతూ వారు చేసిన విజ్ఞప్తిని హైకోర్టు తోసిపుచ్చింది. అయితే తీర్పు వచ్చిన తరువాత సహకార శాఖ బాధ్యులపై చర్యలకు ఉపక్రమించింది. ప్రత్తిపాడు జీడీసీసీ పరిధిలోని ఏడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో అక్రమాలకు పాల్పడిన సిబ్బందిపై పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. రెడ్డిపాలెం సొసైటీ అక్రమాలకు కారణమైన వారిపై కూడా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. బాధ్యులైన ఉద్యోగుల ను గుంటూరు కు పిలిపించి విచారణ చేపట్టారు. జీడీసీసీ సీఈవో కృష్ణవేణి సంబంధిత ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నామని చెబుతున్నారు.

# గుంటూరు జిల్లా ఎడ్లజతకు ప్రథమ స్థానం


సత్తా చాటిన పాతమల్లాయిపాలెం ఎడ్లజత

గురజాలటౌన్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాత పాటేశ్వరి అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీల్లో భాగంగా గురువారం ఆరుపళ్ల విభాగంలో పోటీలు జరిపారు. గుంటూరు జిల్లా ప్రతిపాడు మండలం పాతమల్లాయిపాలెంకు చెందిన సిద్ధంశెట్టి సామ్రాజ్యం ఎడ్లజత నిర్ణీత సమయంలో 5201 అడుగులతో ప్రథమస్థానంలో నిలిచింది. కృష్ణా జిల్లా విజయవాడకు చెందిన వల్లభనేని మోహన్‌రావు ఎడ్లజత 5 వేల అడుగులతో రెండోస్థానం, గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం పెదపరిమికి చెందిన మోదుగుల రామిరెడ్డి ఎడ్లజత 4600 అడుగులతో మూడోస్థానం, గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం పెదగొట్టిపాడుకు చెందిన గరికపాటి లక్ష్మయ్య చౌదరి ఎడ్లజత 4324 అడుగులతో నాలుగోస్థానం, పల్నాడు జిల్లా గురజాలకు చెందిన లింగా ధరణిచౌదరి ఎడ్లజత 4256 అడుగులతో ఐదోస్థానంలో నిలిచాయి. కమిటి సభ్యులు తెన్నేటి బుచ్చిబాబు, నల్లా లక్ష్మయ్య, నెల్లూరి మల్లయ్య, నాగేశ్వరరావు, విశ్వనాథం, చలవాది శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

# యువకుడి హత్యకేసులో ఏడుగురు నిందితుల అరెస్టు


నిందితులను అరెస్టు చేసిన పాతగుంటూరు పోలీసులు

గుంటూరు(కార్పొరేషన్), డిసెంబరు 19 (ఆంధ్యజ్యోతి): పాతగుంటూరు శివారులో తెనాలికి చెందిన యువకుడిని దారుణంగా హత్య చేసిన కేసులో ఏడుగురు నిందితులను అరెస్టు చేసినట్లు గురువారం రాత్రి పాతగుంటూరు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. తెనాలి చెంచుపేటకు చెందిన చప్పిడి చంద్రశేఖర్ కుమారుడు దీపక్ (26) కు గుంటూరు ఎస్వీఎన్ కాలనీకి చెందిన గడ్డల కిరణ్‌కుమార్ అనే యువకుడితో పరిచయం ఏర్పడింది. వీరిద్దరు కలిసిమెలిసి మందు తాగుతూ జులాయిగా తిరుగుతుంటారు. ఈ క్రమంలో గత ఏప్రిల్‌లో కిరణ్‌కుమార్‌కు తెలియకుండా అతని ఫోన్‌పే ద్వారా దీపక్ తన ఖాతాకి రూ.53వేలు పంపుకున్నాడు. విషయం తెలుసుకున్న కిరణ్‌కుమార్ తన డబ్బు ఇవ్వాలని పలుమార్లు అడిగినప్పటికీ దీపక్ దాటవేసుకుంటూ వస్తున్నాడు. దీంతో డబ్బు కోసం దీపక్‌ను హత్య చేసేందుకు కిరణ్‌కుమార్ పథకం రూపొందించాడు. ఈ నెల 16న దీపక్ ఉండే తెనాలికి కిరణ్‌కుమార్ అతని స్నేహితులైన గుంటూరు లాలాపేటకు చెందిన బూసా రవిశంకర్, పాతగుంటూరు కుమ్మరబజారుకు చెందిన షేక్‌అక్బర్, నల్లమేకల అశోక్, నల్లమేకల గోపీ తదితరులు అర్ధరాత్రి వెళ్లారు. అక్కడే బార్‌లో మద్యం తాగారు. అక్కడి నుంచి గుంటూరులో మందు పార్టీ ఉంది రమ్మని దీపక్‌ను తమ వెంటపెట్టుకుని వచ్చారు. పాతగుంటూరులోని శివారు ప్రాంతమైన బాలాజీ నగర్ జీరో లైను చివర ఉన్న ఖాళీ స్థలంలోకి తీసుకువెళ్లారు. అక్కడ కూర్చుని మద్యం తాగుతూ పథకం ప్రకారం కిరణ్‌కుమార్ చెప్పినట్లుగా రవిశంకర్ మెడలో గోల్డ్ చెయిన్ దీపక్ లాగాడని, సగం చెయిన్ తెగి మిగతా సగం ఎక్కడ పడిందో తెలియలేదని, దీపక్‌ను ఐదుగురు నిందితులు కలిసి కర్రలు, చేతులు, కాళ్లతో కొట్టి తీవ్రంగా గాయపర్చారు. ఈ లోగా మూడో నిందితుడైన అక్బర్ తన స్నేహితులైన వినోభానగర్‌కు చెందిన షేక్ ఫిరోజ్, పాతగుంటూరు బాలాజీనగర్‌కు చెందిన మైలా వెంకటసాయికుమార్ అలియాస్ సాయిలను కూడా ఘటనా స్థలానికి పిలిపించాడు. అక్కడికి వచ్చిన వీరిద్దరు కూడా దీపక్‌ను కొట్టారు. అపస్మారక స్థితిలో పడి ఉన్న దీపక్‌ను గుంటూరు ప్రభుత్వాస్పత్రికి తరలించి అక్కడ అతని పేరు దీపక్ బదులు చప్పిడి వెంకటరెడ్డి అని రాయించి పారిపోయారు. చికిత్స పొందుతూ దీపక్ మృతి చెందగా సమాచారం అందుకున్న పాతగుంటూరు పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు. ఏడుగురు నిందితులను అరెస్టుచేసి కోర్టుకు హాజరుపర్చినట్లు తెలిపారు.

# ముగిసిన ఐపీఎస్‌జీఎం క్రీడలు


విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ శేఖర్

గుంటూరు(విద్య), డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక నల్లపాడులోని ఎంబీటీఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఐపీఎస్‌జీఎం-2024 క్రీడా పోటీలు గురువారం ఘనంగా ముగిశాయి. రాష్ట్రస్థాయిలో క్రీడలు జనవరి 28, 29, 30 తేదీల్లో విశాఖపట్నంలో జరుగుతాయని ప్రిన్సిపాల్ టిశేఖర్ తెలిపారు.

### పోటీల్లో విజేతలు వీరే...

వ్యక్తిగత ఛాంపియన్‌షిప్ కప్ ఫర్ బాయ్స్‌ను దేముడు (మైనార్టీ ప్రభుత్వ పాలిటెక్నిక్, నల్లపాడు), గేమ్స్ ఛాంపియన్‌షిప్ కప్ ఫర్ బాయ్స్‌ని బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ, స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ ఫర్ బాయ్స్ ఎంబీటీఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ గెలుచుకున్నాయి. అదేవిధంగా ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కప్ ఫర్ బాయ్స్‌ను ఎంబీటీఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్, నల్లపాడు విద్యార్థులు గెలుచుకున్నారు. కార్యక్రమంలో బీడబ్ల్యూఎం డైరెక్టర్ వి.శంకర్, జిమ్నాస్టిక్స్ ఫెడరేషన్ కార్యదర్శి నంబూరు సుబ్బారావు, టీజేపీఎస్ కళాశాల కార్యదర్శి కేవీ బ్రహ్మం, బలరామకృష్ణ స్పిన్నింగ్ మిల్ అధినేత వంకాయలపాటి బలరామకృష్ణయ్య బహుమతులు అందజేశారు.

## సీపీడీసీఎల్ సీఎండీ ఆకస్మిక పర్యటన


ఎస్ఈ మూర్తి, ఈఈ శ్రీనివాసబాబులకు సూచనలు చేస్తున్న సీఎండీ రవి

గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఏపీ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీ సీపీడీసీఎల్) చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి.రవి గురువారం గుంటూరు సంగడిగుంట విద్యుత్ భవన్‌కు ఆకస్మిక పర్యటనకు వచ్చారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఆయన పర్యటనకు రావటంపై అధికారుల్లో కొంత హైరానా నెలకొంది. విజయవాడ కేంద్రం కార్యాలయం నుంచి వచ్చిన సీఎండీ నేరుగా గుంటూరు సంగడిగుంటలోనున్న విద్యుత్‌భవన్‌కు చేరుకున్నారు. సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన సర్కిల్ ఆపరేషన్ ఇన్‌ఛార్జ్ ఎస్ఈ కేపీఎల్ఎస్‌మూర్తితో కలిసి విద్యుత్ భవన్ ప్రాంగణంలో ఉన్న స్కాడా భవనాన్ని సందర్శించారు. జిల్లాలో విద్యుత్ సరఫరాతో పాటు ఇటీవల చేసిన పనుల పురోగతి, విద్యుత్ సబ్‌స్టేషన్‌ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్కాడాకు అనుబంధంగా ఉన్న కాకుమానువారితోటలోని సబ్ స్టేషన్‌ను సందర్శించి వివిధ ఫీడర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సబ్‌స్టేషన్ లోని పరికరాలను పరిశీలించారు. టౌన్-1 ఆపరేషన్ ఈఈ తిరుమలశెట్టి శ్రీనివాసబాబు పలువురు అధికారులున్నారు.

## ప్రతి రైతుకూ యూనిక్ ఐడీ


సమావేశంలో మాట్లాడుతున్న ఢిల్లీరావు

ఫిరంగిపురం, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రతి ఒక్క రైతుకు యూనిక్ ఐడీని ఏర్పాటు చేసి ఇవ్వాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. గురువారం మండలంలోని నుదురుపాడు గ్రామంలో కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండలంలోని నుదురుపాడు, మేరికపూడి, గుండాలపాడు, వేమవరం గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రైతులందరికీ యూనిక్ ఐడీ ఇస్తున్నట్లు తెలిపారు. ఇక నుంచి కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పీఎం కిసాన్ యోజన కింద ప్రభుత్వం అందించే రూ.6 వేలు గ్రాంట్‌కు అర్హులవుతారని ఆయన తెలిపారు. అదనపు వ్యవసాయ డైరెక్టర్ కె.విజయలక్ష్మి, వ్యవసాయ సంచాలకులు బాల సుబ్రహ్మణ్యం, గుంటూరు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్నా వెంకటేశ్వర్లు, సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు పి.శ్రీనివాసరావు, ఏవో జె.వాసంతి పాల్గొన్నారు

**నెక్ సూచించిన కోడిగుడ్ల ధర**

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.10 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

**బ్రాయిలర్ ధరలు**

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

| | |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 101,109,120 |
| చికెన్ విత్ స్కిన్ | 194.00 |
| చికెన్ స్కిన్ లెస్ | 204.00 |

## దౌత్య సంబంధాలు మరింత బలోపేతం


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న భారత్, మడగాస్కర్ దౌత్య ప్రతినిధులు

గుంటూరు(విద్య), డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): భారత్, మడగాస్కర్ దేశాల మధ్య అకడమిక్, పరిశోధనలు, అగ్రికల్చర్ రంగం విభాగాల్లో టెక్నాలజీతోపాటు పరస్పర అవగాహన, దౌత్య సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయని మడగాస్కర్‌లోని మినిస్ట్రీ ఆఫ్ నేషనల్ ఎడ్యుకేషన్ పెడగాజి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇన్‌ఛార్జి రావోనిహెరిజఓనా ఆండ్రియామియాకట్సిలావో అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని ఆఫీస్ ఆఫ్ డీన్ ఇంటర్నేషనల్ స్టూడెంట్స్, అకాడమీ ఫర్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో 'కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్' అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించిన వర్క్‌షాప్‌ను గురువారం ఘనంగా ముగించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రావోనిహెరిజఓనా ఆండ్రియామియాకట్సిలావో మాట్లాడుతూ తమ దేశంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ మడగాస్కర్ ప్రభుత్వానికి తమ యూనివర్సిటీ, పాఠశాల నుంచి ఉన్నత విద్య వరకు సమర్థమైన కరిక్యులం సృష్టించడంలో సహాయం అందిస్తామన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, మడగాస్కర్‌లోని మినిస్ట్రీ ఆఫ్ నేషనల్ ఎడ్యుకేషన్ సెకండరీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ రాండ్రియానరివో హసినైనా రిచర్డ్, మాస్ అండ్ సివిక్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఫియాంగో మానపోక్ జుడిత్, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు పాల్గొన్నారు.

## విదర్భపై రాజస్థాన్ ఘనవిజయం


అగర్వాల్ (65 పరుగులు)

మంగళగిరి సిటీ, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): విజయ్ మర్చంట్ ట్రోఫీలో భాగంగా మంగళగిరి ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో జరుగుతున్న మ్యాచ్‌లో విదర్భ జట్టుపై రాజస్థాన్ 5 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 205 పరుగులు చేయగా, రాజస్థాన్ 159 పరుగులకు ఆలౌటయింది. యథార్థ్ భరద్వాజ్ 101 పరుగులు చేయగా, విదర్భ బౌలర్లు దేవాన్ష్ నింబాల్కర్ 4, ఓం ధోత్రే 3 వికెట్లు పడగొట్టారు. రెండో ఇన్నింగ్స్‌లో విదర్భ జట్టు 67.5 ఓవర్లలో 141 పరుగులకు ఆలౌటయింది. రాజస్థాన్ బౌలర్లు పెరు దేవాద్వల్ 3, హర్షా సింగ్ 3, సుజల్ పర్మార్ 2 వికెట్లు పడగొట్టారు. 189 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన రాజస్థాన్ జట్టు 35 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి లక్ష్యాన్ని ఛేదించింది. విదర్భ బ్యాటర్లు ఆరాధ్య అగర్వాల్ 65, రాహుల్ 42, రజత్ భాగేల్ 33 పరుగులు చేశారు. ఈ మ్యాచ్‌లో విజయం సాధించడంతో రాజస్థాన్ జట్టు 6 పాయింట్లు సొంతం చేసుకుంది.

## ముగిసిన పాలిటెక్నిక్ కళాశాలల స్పోర్ట్స్‌మీట్


విజేతలతో కళాశాల ప్రిన్సిపల్ ఉషారాణి

గుంటూరు(విద్య), డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): గత రెండు రోజులుగా గుంటూరులోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతున్న జిల్లా స్థాయి 27వ మహిళల ఇంటర్ పాలిటెక్నిక్ ఆటల పోటీలు గురువారం ముగిశాయి. ఈ ఆటల పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ఇన్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్, గేమ్స్ ఛాంపియన్‌షిప్, స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్, వ్యక్తిగత స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ అన్నింటినీ ఉమెన్స్ పాలిటెక్నిక్ గుంటూరు కళాశాల విద్యార్థినులు కైవశం చేసుకున్నారు. స్పోర్ట్స్‌లో వ్యక్తిగత ఛాంపియన్‌షిప్ గుంటూరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ విద్యార్థిని ఈసీఈ బ్రాంచ్‌కి చెందిన కె.నవ్య దక్కించుకుంది.

### పోటీల్లో విజేతలు వీరే...

ఖోఖో విన్నర్స్- మహిళా పాలిటెక్నిక్, గుంటూరు వాలీబాల్ విన్నర్స్- సెయింట్ మేరీ ఉమెన్ పాలిటెక్నిక్, బ్యాడ్మింటన్ సింగిల్స్ విన్నర్స్ - సాయితిరుమల కాలేజి, బ్యాడ్మింటన్ డబుల్స్ విన్నర్స్‌గా - సెయింట్ మేరీస్ ఉమెన్స్, టేబుల్ టెన్నిస్ సింగిల్స్ విన్నర్స్‌గా హిందూ కాలేజ్, టేబుల్ టెన్నిస్ డబుల్స్ విన్నర్స్‌గా మహిళా పాలిటెక్నిక్ విద్యార్థినులు నిలిచారు. ఈ సందర్భంగా కళాశాలల సిబ్బందికి జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయి. పోటీల్లో విన్నర్స్‌గా పొన్నూరు ప్రభుత్వ పాలిటెక్నిక్, రన్నర్స్‌గా మహిళా పాలిటెక్నిక్ గెలుపొందారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ఉషారాణి, పొన్నూరు పాలిటెక్నిక్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏ అనుమానాస్పద మృతి

చేబ్రోలు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండల, కొత్తరెడ్డిపాలెం గ్రామంలోని గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ కారుమూరి పెద్ద యేబు గురువారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. గ్రామంలోని బొడ్డురాయి రోడ్డులో నీళ్ల ట్యాంక్ సత్రం వద్ద పెద్ద యేబు మృతి చెంది ఉండటాన్ని స్థానికులు గుర్తించి మృతుడి బంధువులకు సమాచారం ఇచ్చారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు చేబ్రోలు పోలీసులు కేసు నమోదు చేసి పెద్ద యేబు మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.


**సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్**
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001.
ఇ-మెయిల్ ఐడి: crmd@cityunionbank.in, ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

**SARFAESI చట్టం 2002 క్రింద టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన**

రుణగ్రహీతలు/హామీదారులు : నం.1) మెసర్స్ ఆర్.బి ప్యాక్స్, ఎస్.నం.721, మెయిన్ రోడ్, పసుమర్రు గ్రామం, చిలకలూరిపేట, చిలకలూరిపేట మండలం, గుంటూరు-522616. నం.2) శ్రీమతి మేడికొండూరి రాధిక అలియాస్ హారిక, భర్త మేడికొండూరి రాంబాబు, డి.నం.16-81, బొబ్బల సత్యనారాయణ వీధి, కళామందిర్ సెంటర్ సమీపాన, చిలకలూరిపేట-522616. నం.3) శ్రీ మేడికొండూరి రాంబాబు, తండ్రి మేడికొండూరి రాఘవయ్య, డి.నం.16-81, బొబ్బల సత్యనారాయణ వీధి, కళామందిర్ సెంటర్ సమీపాన, చిలకలూరిపేట-522616 వారి నుండి 10.12.2024 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏవేని ఇతర బకాయిలతో కలిపి 09.12.2024 నాటికి రూ.36,98,005/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల తొంభై ఎనిమిది వేల ఐదు మాత్రమే) లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

**మా బ్యాంక్‌కు తనఖా పెట్టిన స్థిరాస్తి**
(శ్రీమతి మేడికొండూరి రాధిక అలియాస్ హారిక, భర్త మేడికొండూరి రాంబాబుకు చెందిన ఆస్తి)
గుంటూరు జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట మండలం, పసుమర్రు గ్రామ పంచాయతీ ఏరియాలో గల పసుమర్రు గ్రామ డి.నం.721 లోని భవిష్యత్తులో దానిపై నిర్మించబోయే నిర్మాణాలు మరియు ప్రస్తుత ఏవేని నిర్మాణంలో ఉన్న నిర్మాణాలతో పాటు 735.680 చ.గజ స్థలం, అస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: మార్గం కొరకు వదిలివేయబడిన నడవ 12 అడుగులు- 209 లింకులు, దక్షిణం:సర్కార్ డొంక-80 లింకులు, పశ్చిమం: పల్లపు కృష్ణ భూమి-171 లింకులు, ఉత్తరం: రుద్రమళ్ల నారాయణస్వామి భూమి-80 లింకులు.

**రిజర్వు ధర: రూ. 57,00,000/-**
(రూపాయలు యాభై ఏడు లక్షలు మాత్రమే)

**వేలం వివరాలు**

| టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీ : | ప్రదేశం |
|---|---|
| 27-01-2025 | సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, చిలకలూరిపేట శాఖ, నం.7-376/1, గాంధీపేట, ఎన్.ఆర్.టి. సెంటర్, చిలకలూరిపేట, గుంటూరు-522616 టెలిఫోన్ నం.08647-257444, సెల్ నం.9398314148 |

టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు - చిలకలూరిపేట శాఖ, నం.7-376/1, గాంధీపేట, ఎన్.ఆర్.టి. సెంటర్, చిలకలూరిపేట, గుంటూరు-522616 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. అన్ని తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.08647-257444, సెల్ నం.9398314148లను సంప్రదించవచ్చును. 5. అస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.
ప్రదేశం : కుంబకోణం, తేదీ : 18.12.2024 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN-L65110TN1904PLC001287. టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

ఆంధ్రజ్యోతి

దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

సంప్ర॥ 99854 11213 99854 11225 | 99854 01877 99854 04047 99854 01614

## సహస్ర నాగవల్లీ దళార్చన

గుంటూరు(తూర్పు), డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): స్థానిక సంపత్ నగర్‌లోని రామనామక్షేత్రంలో 98వ రామకోటి మహోత్సవాలు వైభ వంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సందర్భంగా గురువారం ఉదయం రాజరాజేశ్వరి భజన సమాజం వారితో సమిష్టి పారాయణం జరిగింది. అనంతరం ఆలయ అర్చకుల బృందం నిర్వహణలో ఆలయ ప్రాంగణంలోని ప్రసన్నాంజనేయ స్వామికి విశేష సహస్ర నాగవల్లీ దళార్చన నిర్వహించారు. సాయంత్రం ఆంజనేయస్వామి తిరువీధి ఉత్స వం కోవెల మాడ వీధులలో వైభవంగా నిర్వహించారు.

## కాంగ్రెస్ శ్రేణుల నిరసన

గుంటూరు, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను వెంటనే తన పదవి నుంచి బర్తరఫ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే, ఏపీసీసీ అధికార ప్రతినిధి షేక్ మస్తాన్‌వలి డిమాండ్ చేశారు. పార్లమెంటులో అమిత్‌షా వ్యాఖ్యలను నిరసిస్తూ మస్తాన్‌వలి ఆధ్వర్యంలో పొన్నూరు రోడ్డులో అంబేద్కర్ విగ్రహం ఎదుట కార్యకర్తలతో కలిసి రాజ్యాంగ విలువలు కాపాడాలంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చిలకా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో లాడ్జి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం ఎదుట గురువారం సాయంత్రం కాంగ్రెస్ శ్రేణులు కొవ్వొత్తుల ప్రదర్శనతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, రాజనీతి కోవిదుడు అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షా తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## ఆటో డ్రైవర్ ఆత్మహత్య

గుంటూరు డిసెంబరు19 (ఆంధ్రజ్యోతి): స్థానిక నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్డు భవానీనగర్ ఐదో లైన్‌కు చెందిన ఆటో డ్రైవర్ మదమంచి ప్రసాద్ (52) పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నల్లపాడు సీఐ వంశీధర్ కథనం మేరకు, గుజ్జనగుండ్ల జెండా చెట్టు సెంటర్‌కు చెందిన వెంకయ్యకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు ప్రసాద్. అతనికి వివాహమైంది. భార్యాభర్తల మధ్య మనస్పర్థల కారణంగా పదేళ్ల క్రితం నుంచి విడిపోయిన వాళ్లిద్దరూ వేర్వేరుగా ఉంటున్నారు. ప్రసాద్ రెండు రోజుల క్రితం శివ మాల ధరించారు. గురు వారం ఉదయం 8 గంట సమయంలో ఇంట్లో పూజ చేసుకుని బయటకు వెళ్లారు. కాగా మధ్యాహ్నం సుమారు 12:00 సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ప్రసాదు ఫోన్ నుంచి తండ్రికి ఫోన్ చేసి, పురుగుమందు తాగినట్లు చెప్పారు. ఈ సమాచారం అందుకున్న నల్లపాడు పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లారు. ప్రసాద్ ఆత్మహత్యకు దాచేసిన కారణాలు తెలియరాలేదు. వెంకయ్య ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతుడు ప్రసాద్

## విద్యుత్‌పొదుపులో భాగస్వాములు కావాలి

● విద్యుత్ ఉద్యోగుల అవగాహన ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ ను పొదుపుగా వినియోగించడంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి పిలుపునిచ్చారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా గురువారం విద్యుత్ ఉద్యోగుల అవగాహన ర్యాలీని ఆమె కలెక్టరేట్ ఎదుట ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్‌ను పొదుపుగా వినియోగిస్తూ , భావితరాల వారికి ఇంధన వనరులను అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పొదుపుగా వినియోగంపై ప్రజల్లో మరింత అవగాహన రావాల్సిన అవసరం ఉందన్నారు. పీఎం సూర్యగృహ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనిపై రాయితీ కూడా అందించటం జరుగుతుందన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ భార్గవ్‌తేజ, గుంటూరు సర్కిల్ ఆపరేషన్‌ఎస్‌ఈ కేవీఎల్‌ఎన్ మూర్తి మాట్లాడారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఖాజావలి, సీఆర్‌డీఏ ఆపరేషన్ ఎస్‌ఈ సుబ్ర మణ్యం, గుంటూరు టౌన్-1 ఆపరేషన్ ఈఈ తిరుమలశెట్టి శ్రీనివాసబాబు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ ఉద్యోగుల ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్

### ఫసల్ బీమా యోజనలో నమోదు కావాలి

గుంటూరు సిటీ, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రబీలో పంటల సాగు చేస్తున్న రైతులందరూ ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో నమోదయ్యేలా పకడ్బందీ ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో గురువారం ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజతో కలసి ఆమె పాల్గొన్నారు. నాగలక్ష్మి మాట్లాడుతూ రబీలో పంటలు సాగు చేస్తున్న రైతులందరూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో నామామాత్రంగా 0.3 శాతం ప్రీమియం చెల్లించి నమోదు అయ్యేందుకు 2024 డిసెంబరు 31 వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖ అధికారి రవీందర్ బాబు, లీడ్ బ్యాంకు మేనేజరు మహిపాల్ రెడ్డి, సీఎస్‌ఈ స్టేట్ ఇన్‌చార్జి సైదా వలి, ఫ్యూచర్ జనరాలీ ఇన్స్ రెన్స్ కంపెనీ జిల్లా మేనేజరు అభిషేక్ పాల్గొన్నారు.

## ఏ ఒక్కరికీ అన్యాయం జరగనివ్వను: ఎమ్మెల్యే మాధవి

గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని ప్రజల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగనివ్వనని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి అన్నారు. స్థానిక 23వ డివిజన్‌లోని దర్గా వెనుక ఉన్న పాత బట్టల షాపులను కోర్టు తీర్పు నేపథ్యంలో అధికారులు తొలగించారని, తమకి న్యాయం చేయాలని కోరుతూ గురువారం బాధితులు ఎమ్మెల్యే మాధవిని కోరారు. దీంతో ఆమె తహసీల్దార్ వెంకటేశ్వరావుతో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోర్టు ఉత్తర్వుల మేరకు ఈ షాపులను కూలగొట్టారని, అది తనకు ఆవేదన కలిగించిందని అన్నారు. జరిగిన నష్టం నుంచి బాధితులను ఏ విధంగా ఆదుకోవాలనే దానిపై సమాలోచనలు చేస్తామని, త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత 40 సంవత్సరాలుగా అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు తమకు పట్టాలు ఇప్పించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు. ఆ బాధ్యతను తహసీల్దారుకు అప్పగించారు. ఇదిలా ఉండగా, స్థానిక 35వ డివిజన్‌లోని ఎన్జీవోస్ కాలనీలో గురువారం జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మాధవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు.



బట్టల షాపుల కూల్చివేతపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

### ప్రేమతత్వం క్రీస్తు సందేశం: ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): ప్రేమ తత్వమే ఏసుక్రీస్తు సమాజానికి అందించిన సందేశమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. నియోజకవర్గంలో గురువారం పలుచోట్ల జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాలొన్నారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు ఉమా శంకర్, రాజకుమారి, జనసేన నాయకులు కిషోర్, మాజీ కార్పొరేటర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

## అంచనాలకు తగిన విధంగా అభివృద్ధి పనులు

గుంటూరు కార్పొరేషన్, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులు నిర్దేశిత టెండర్ అంచనాలకు తగిన విధంగా క్షేత్ర స్థాయిలో జరగాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. స్థానిక పాతగుంటూరు, ఎల్‌ఆర్‌కాలనీ, బీటీనగర్, డంపింగ్ యార్డు, సాంబశివతోట తదితర ప్రాంతాల్లో గురువారం కమిషనర్ పర్యటించారు. అభివృద్ధి, పారిశుధ్య పనులను, ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న బహుళ అంతస్తు భవనాలను పరిశీలించిన కమిషనర్, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ నగరంలో అభివృద్ధి పనుల నాణ్యతపై పలు ఫిర్యాదులు అందుతున్నాయని, పనుల ఆమోదం మేరకు చేపట్టిన టెండర్ ప్రకా రమే జరగాలని స్పష్టం చేశారు. పనులు జరుగుతున్న వివిధ దశల్లోనే నాణ్యతా ప్రమా ణాలు, టెండర్ ప్రకారం జరుగుతున్న తీరుని థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఏజెన్సీ పరిశీలించాలన్నారు. స్థానిక ఎల్‌ఆర్ కాలనీలోని పలు ప్రాంతాల్లో , ఏటుకూరు రోడ్డులోని డంపింగ్ యార్డ్ ని పరిశీలించారు. యార్డ్ కి గేటు ఏర్పాటు చేసి, వాచ్‌మెన్‌లను కేటాయించాలని ఈఈని ఆదే శించారు. అనంతరం సాంబ శివపేటలో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాన్ని కమిషనర్ పరిశీలించారు.

## పరీక్షా పే చర్చలో విద్యార్థులు పాల్గొనాలి

గుంటూరు(విద్య),డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): పరీక్షా పే చర్చలో విద్యార్థులు పాల్గొనేలా ఉపాధ్యాయులు సహకరించాలని డీఈవో సీవీ రేణుక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1 నుంచి జనవరి 14వ తేదీ వరకు జరుగుతుందని వివ రించారు. ఉన్నత పాఠశాలల్లో 6 నుండి 12వ తరగతి వరకు గల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులను ఈ కార్యక్రమంలో నమోదు చేయించాలని సూచించారు. ఇతర వివరాల కోసం డాక్టర్ కె. ప్రసాద్, డైట్ లెక్చరర్, బోయపాలెం, 8019207528 నంబరులో లేదా https://innovativeindia. mygov.in అనే వెబ్‌సైట్‌లో సంప్రదించాలని సూచించారు. ఈ ఏడాది మార్చి 2025లో జరిగే 10వ తరగతి పరీక్షల హాల్ టిక్కెట్లలో ఎటువంటి తప్పులు దొర్లకుండా చర్యలు తీసుకోవాలని డీఈఓ సీవీ రేణుక ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పరీక్షల సంచాలకుల ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు పాఠశాల రికార్డులు, అపార్ ఐడీ ని అనుసరించి తప్పులు సరిచేసుకోవాలని సూచించారు. ఈ నెల 23 వరకు ఈ అవకాశం ఉందని తెలిపారు.

## గర్భిణులు రక్తహీనత పట్ల అప్రమత్తంగా ఉండాలి

గుంటూరు మెడికల్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు రక్తహీనత, సికిల్‌సెల్ ఎనీమియా పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కే విజయలక్ష్మీ సూచించారు. గురువారం తన ఛాంబర్‌లో జిల్లా స్థాయి మాతృ మరణాల కమిటీ సమీక్ష సమావేశం నిర్వహంచారు. ప్రధానంగా నవంబరు నెలలో గుంటూరు నగరంలో రెండు, తుళ్లూరు మండలంలో ఒకటిగా నమోదైన మాతృ మరణాలపై సమీక్ష జరిపారు. ఆమె మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవడం, రక్తహీనత నివారణ చర్యలు తప్పనిసరిగా పాటిస్తే మాతృ మరణాలను నివారించుకోవచ్చన్నారు.

## హెల్మెట్ డ్రైవ్.. 70 మందికి అపరాధ రుసుం

గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ డీఎస్పీ రమేష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు గురువారం నగరంలో హెల్మెట్ డ్రైవ్ నిర్వహించారు. ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎత్తురోడ్డు సెంటర్, హిమని సెంటర్ ప్రదేశాలలో ఈ డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతున్న ద్విచక్ర వాహనదారులను గులాబి పువ్వులతో అభినందించారు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపు తున్న సుమారు 70 ద్విచక్ర వాహనదారులకు ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ వారు అపరాధ రుసుం విధించారు .వెస్ట్ ట్రాఫిక్ సీఐ సింగయ్య అమరావతి రోడ్ నందలి నారాయణ బాలుర కాలేజీ నందు విద్యార్థులకు హెల్మెట్ ధరించడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ డిఎస్పీతో పాటు ట్రాఫిక్ సిఐలు, ఈస్ట్ ట్రాఫిక్ ఎస్ఐ రవీంద్రబాబు, వెస్ట్ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీహరి సిబ్బంది పాల్గొన్నారు.



హెల్మెట్ ధరించిన వారికి గులాబీలు అందిస్తున్న ట్రాఫిక్ డీఎస్పీ రమేష్, ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్

## జీఎస్టీలో ఎదురవుతున్న సమస్యలు తొలగించాలి

● కేంద్ర మంత్రులకు ఆడిటర్ల అసోసియేషన్ వినతి

గుంటూరు(తూర్పు), డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): జీఎస్టీలో ఎదురువుతున్న సమస్యలను తొలగించాలని ఆడిటర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దామచర్ల శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఢిల్లీలో కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేకర్, కింజరపు రామ్మోహన్‌నాయుడు, టీడీపీ పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ ఎంపీ శ్రీ కృష్ణదేవరాయులుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం దామచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జీఎస్టీ వార్షిక నివేదికలు నిర్ణీత సమయంలో దాఖలు చేయని వారిపై జరిమానాలను విధించవద్దని కోరారు. లైసెన్సులను త్వరగా మంజూరు చేయాలన్నారు. జీఎస్టీ కాంపోజిట్ డీలర్లు కట్టే అద్దెపై విధించే జీఎస్టీను తీసివేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, సంఘ నాయకులు కోటేశ్వరరావు, ఆదినారాయణ, సీతాపతిరావు, షరీఫ్ ఖాన్, శివ తదితరులు ఉన్నారు.

### ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలి

గుంటూరు(విద్య),డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందించే శిక్షణా కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల విద్య సంయుక్త సంచాలకులు లింగేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక చౌత్రా సెంటర్ లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎస్ఎస్ఏ అదనపు ఏసీపీ జి. విజయలక్ష్మి, ఎంఈవోలు ఖుద్దూస్, జ్యోతి కిరణ్ , హెచ్ఎం ఎస్‌కె ఎండీ ఖాసిం, కోర్సు పరిశీలకులు అనిల్ మధుబాబు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో నిర్ణయాలే భవిష్యత్‌ను నిర్దేశిస్తాయి

గుంటూరు(విద్య),డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశలో తీసుకునే నిర్ణయాలే భవిష్యత్‌ను నిర్దే శిస్తాయని భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. గోరంట్లలోని పది క్యాంపస్‌లో గురు వారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రామకృష్ణ మాట్లాడుతూ జీవిత మంటేనే ఎన్నో సవాళ్లతో కూడుకుని ఉంటుందని, క్రమ శిక్షణ, పట్టుదల ఉంటే ఎంతటి సవాలునైనా అధిగమించ వచ్చని అన్నారు.. ఎదురయ్యే ప్రతి పరిస్థితిని సమయస్ఫూర్తితో అధిగమిస్తూ అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈ దశలో మీ ఏకాగ్రతను సడలించే ఎన్నో పరిస్థితులు ఎదురవుతాయని, వాటిని ఎదుర్కొని నిలబడినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. పది పరీక్షలు విద్యార్థి జీవితంలో కీలక మని సమర్థవంతంగా పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో ముఖ్య సలహాదారు మైఖేల్‌రాజ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భాష్యం రామకృష్ణ

### యూటీఎఫ్ నాయకుల నిరసన

గుంటూరు(విద్య),డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): ప్రతి విషయానికి ఉపాధ్యాయులనే బాధ్యులను చేయటం, బోధ నేతల పనులు పెంచి క్షణాలలో జరిగిపోవాలని ఒత్తిడి చేయడం వల్ల మానసిక ఆందోళనతో ఇబ్బందులు పడుతున్నారని యూటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యూ రాజశేఖర్ రావు, ఎం కళాధర్ పేర్కొన్నారు.చిత్తూరు జిల్లా పూతలపట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు సిద్దయ్య శెట్టి మరణానికి నివాళులర్పిస్తూ గురువారం స్థానిక కార్యాలయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.




OUR STORES

Our Customer Care ✆ 0863-2268838

GUNTUR : Opp. Incometax Office, Lakshmipuram ✆ 0863-2226463, Mahatma Gandhi Inner Ring Road, ✆ 9246655559, Chandana Brothers Complex, Jinna Tower, ✆ 0863-2226464, Haier Exclusive Showroom, Revenue Complex ✆ 0863-2345559, L.G. Best Shopee, ✆ 0863-2336464, Arundelpet, Main Road ✆ 0863-2217717, 27 VIJAYAWADA : Main Road, Poranki ✆ 0866-2499008, 2499009, Bhavanipuram, Swathi Theatre, Road, Sivalayam Center, ✆ 0866-2414193, 2414194, Eluru Road, Gunadala, VIJAYAWADA, ✆ 0866-2999922 MACHILIPATNAM : Opp. Raithu Bazar ✆ 9182053171, TIRUVURU : Ganesh Bomma Centre ✆ 8121437111, NUZIVIDU : Main Road, Near Municipal office, ✆ 7396476111 MANGALAGIRI : RR Towers, Near Old Bus Stand, ✆ 08645-233664 TENALI : Opp. Saibaba Temple Bose Road, ✆ 08644-226337, Gandhi Chowk, ✆ 08644-238827, 47 ONGOLE : Near Power Office, Prasanna Nilayam, Kurnool Road, ✆ 08592-282620, 282621, Old LIC Office Building, G.T. Road, Ramnager, ✆ 08592-282818 CHILAKALURIPET : Sai Karthik Citi Centre, G.T. Road, ✆ 9640755559, 9640855559 NARASARAOPET : Bank Street, Arundelpet, ✆ 08647-222559, 229559, PIDUGURALLA : Pillutla Road, ✆ 9182053174, AMARAVATHI : Main Road, Beside Church, ✆ 9182053161, PONNURU : G.B.C. Road, Beside Sajja Chandramouli Hospital, ✆ 7093335111 BAPATLA : College Road, Bapatla, ✆ 08643 - 220017 JAGGAYYAPETA : Kodhada Road, Jaggayyapeta, ✆ 9642559111, 7396476111

# శిరస్త్రాణంపై.. నిర్లక్ష్యమేల?


హెల్మెట్లు ధరించకుండా వెళుతున్న వాహనదారులు



● నవంబరు 25న గుంటూరు నగరం ఇన్నర్‌రింగురోడ్డులో ద్విచక్రవాహనంతో రోడ్డు దాటుతున్న మరొక ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరు మృతి చెందారు. వారిద్దరూ హెల్మెట్ ధరించకపోవడంతో తల రోడ్డును బలంగా తాకడంతో అక్కడిక్కడే వారు మృతి చెందారు. హెల్మెట్ ధరించి ఉంటే ఇద్దరూ ప్రాణాలతో బయటపడే వారు.

● అక్టోబరు చివరి వారంలో గుంటూరు నగరం మిర్చియార్డు వద్ద వేగంగా వస్తున్న లారీ ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. హెల్మెట్ ధరించి ఉంటే అతడి ప్రాణాలు దక్కేవి.

● ఇటీవల ఓ ఉపాధ్యాయురాలు కుమారుడి వాహనంపై విధులకు వెళ్తుండగా ఆమె చీర బైక్ చైన్‌లో ఇరుక్కుంది. దీనిని గమనించకుండా వాహనాన్ని వేగంగా ముందుకు పోనీయడంతో ఆమె బైక్‌పై నుంచి కింద పడి అక్కడిక్కడే మృతి చెందారు. ఆమె హెల్మెట్ ధరించినట్లైతే ప్రమాదం నుంచి బయట పడేది.

- ఇలా నిత్యం ఎక్కడో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. పలువురు మృత్యువాత పడుతున్నారు. హెల్మెట్లు ధరించకపోవడంతోనే మరణాలు సంభవిస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులు నిర్లక్ష్యంతో ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారు. హెల్మెట్‌లపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించేలా చర్యలు తీసుకోవాలని తామిచ్చిన ఆదేశాలను అధికారులు అమలు చేయడం లేదని హైకోర్టు ప్రస్తావించింది. దీంతో ఇతర జిల్లాల్లో అధికారులు హెల్మెట్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అధికారులు కనీసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం లేదు.

● రోజురోజుకు పెరుగుతున్న మరణాలు
● హెల్మెట్‌పై ఆసక్తి చూపని వాహనదారులు

గుంటూరు(తూర్పు), డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాలను నడపడంలో తాము నేర్పరులమని, హెల్మెట్లు అవసరం లేదని కొందరూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కొంత మంది హెల్మట్లను అడ్డంకిగా భావిస్తున్నారు. చాలామంది హెల్మెట్లను ధరించాలంటే ఆసక్తి చూప డం లేదు. కొంతమంది ద్విచక్ర వాహనదారులు తల వెంట్రుకలు రాలిపోతాయని, ఇతర అనారోగ్య సమస్యలు వస్తున్నాయంటూ హెల్మెట్‌ను నిర్లక్ష్యం చేస్తున్నారు. మరి కొంతమంది ద్విచక్ర వాహనాలను రూ.లక్షలతో కొనుగోలు చేసి రూ.వెయ్యి లోపు ఖర్చయ్యే హెల్మెట్‌ను కొనుగోలు చేసేందుకు వెనుకాడుతుంటారు. రోడ్డు ప్రమాదంలో కాళ్లు, చేతులు, ఇతర శరీర భాగాలు గాయపడినా బతకవచ్చు.. కానీ తలకు గాయమైతే ప్రాణానికి ముప్పు తప్పదని తెలిసి కూడా హెల్మెట్ ధరించాలన్న ఆలోచన చేయడంలేదు. మోటారు వాహనాల చట్టం ప్రకారం ప్రతి ద్విచక్ర వాహనదారుడు, అతడి వెనకాల కూర్చున్న వారు తప్పనిసరిగా విధిగా హెల్మెట్ ధరించాలి. కానీ ఈ నిబంధన సక్రమంగా అమలు కావడం లేదు. హెల్మెట్ వినియోగించాలన్న నిబంధనను అమలు చేయాల్సిన బాధ్యత పోలీసులు, రవాణా శాఖపై ఉంది. అంతకు మించి ప్రాణరక్షణ కోసం వాహనదారులు కూడా శిరస్త్రాణం ధరించాలి. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. మిగిలిన సమయాల్లో కేసులు కూడా నమోదు చేయడం లేదు. దీంతో వాహనదారులు హెల్మెట్‌ను నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రతి రోజు ప్రధాన కూడళ్ల వద్ద నిత్యం డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలను నిర్వహిస్తున్నారు. పట్టుబడితే రూ.10 వేల వరకు జరిమానా విధించి, కేసులు పెడుతున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా, హెల్మెట్ల విషయంలో దృష్టి పెట్టడం లేదని విమర్శలున్నాయి.



**● వాహనంతోనే హెల్మెట్**

మోటారు వాహన చట్టం ప్రకారం ప్రతీ డీలరు వాహనం విక్రయించే సమయంలో వినియోగదారుడికి తప్పనిసరిగా హెల్మెట్ ఇవ్వాలి. నాణ్యత ప్రమాణాలతో ఉన్న ఐఎస్ఐ మార్కు కల్గిన హెల్మెట్‌నే వాహనదారులు వినియోగించాలి. అయితే నూతన ద్విచక్ర వాహనాన్ని విక్రయించేటప్పుడు వాటికి హెల్మెట్‌లను జతచేసి ఇవ్వాలనే నిబంధనను డీలర్లు అమలు చేయడం లేదు.



హెల్మెట్లు ధరించని వాహనదారులు

**హెల్మెట్ తప్పనిసరి**



ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ విధిగా ధరించాలి. ధరించని వారిపై కేసు నమోదు చేసి రూ.1000 జరిమానా విధిస్తాం, రెండోసారి పట్టుబడితే డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేస్తాం. రోడ్డు ప్రమాదాలను నియంత్రించే కార్యక్రమంలో భాగంగా ఎవరినీ ఉపేక్షించేది లేదు. రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా నిబంధనలను కఠినంగా అమలు చేస్తాం.
-సత్యనారాయణ ప్రసాద్, ఆర్టీవో, గుంటూరు

# అమరావతి రైల్వేలైన్ కూత



● భూ సేకరణకు కేంద్ర గెజిట్ నోటిఫికేషన్ విడుదల
● 297.499 ఎకరాల భూ సేకరణకు నోటిఫికేషన్
● గొట్టుముక్కల, పరిటాలలో 122.91 ఎకరాలు
● వీరులపాడు మండలంలో 174.56 ఎకరాలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

అమరావతి నూతన రైల్వే మార్గానికి ముందడుగు పడింది. కేంద్ర ప్రభుత్వం తాజాగా భూ సేకరణ ప్రతిపాదనలకు సంబంధించిన గజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ప్రతిపాదిత భూ సేకరణ భూములపై ఏమైనా అభ్యంతరాలుంటే జనవరి 16లోపు తెలపాల్సి ఉంటుంది. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు నిర్మించే నూతన రైల్వేలైన్‌కు 297.499 ఎకరాలను సేకరించేందుకు ఈ గజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామంలో 50.49 ఎకరాలు, పరిటాలలో 72.42, వీరులపాడు మండలం పెద్దాపురంలో 50.92 ఎకరాలు, గూడెం మాధవరంలో 7.71 ఎకరాలు, జుజ్జూరులో 28.89 ఎకరాలు, నరసింహారావు పాలెంలో 17.44 ఎకరాలు, చెన్నారావు పాలెంలో 26.45 ఎకరాలు, అల్లూరులో 43.15 ఎకరాల చొప్పున భూ సేకరణకు నోటిఫికేషన్ విడుదల చేశారు. ప్రతిపాదించిన భూముల్లో నూటికి 99 శాతానికి పైగా ప్రైవేటు భూములే ఉన్నాయి. ప్రభుత్వ భూములు చాలా తక్కువ. ఒకటి రెండు దేవదాయ భూములు కూడా ఉన్నాయి. పంచాయతీల పరిధిలో చాలా స్వల్ప సంఖ్యలో పుంత, పీడబ్ల్యూడీ కెనాల్, వాగు, ఇళ్ల స్థలాలు ఉన్నాయి. పరిటాలలో సర్వే నెంబర్ 8లో సుమారు 3 ఎకరాల వరకు కోర్టు కేసులో ఉన్న భూములను కూడా భూ సేకరణలో పెట్టారు. ఈ భూములను వెంటనే సేకరించటం కుదరదు. కోర్టు కేసులు తేలితే తప్ప సేకరించలేని పరిస్థితి. ఇవికాకుండా పలుచోట్ల డొంకలు కూడా భూ సేకరణలో ఉన్నాయి. పరిటాలలో సర్వే నెంబర్ 13లో ఎన్‌హెచ్ రోడ్డుకు సంబంధించిన భూమిలో 82 సెంట్ల మేర కోల్పోవాల్సి వస్తుంది. ఒకటి రెండుచోట్ల మాత్రమే అసైన్డ్ ల్యాండ్స్‌ను తీసుకోవాల్సి వస్తోంది.




## భయం వీడితే
# ఆంగ్లంలో అత్యధిక మార్కులు

● సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ సన్నద్ధం కావాలి
● పది విద్యార్థులకు ఆంగ్ల ఉపాధ్యాయురాలు పద్మ సూచనలు


పమిడిమర్రి పద్మ, జడ్పీ ఉన్నత పాఠశాల, వెనిగండ్ల, గుంటూరు

గుంటూరు(విద్య), డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఈ విద్యా సంవత్సరం (2024-25) నూతనంగా అమల్లోకి వచ్చిన ఎస్‌సీఈఆర్టీ పాఠ్య పుస్తకాలకు అనుగుణంగా ఆంగ్లం బ్లూ ప్రింట్‌లో చిన్న చిన్న మార్పులు చేశారు. గతంలోలాగే మూడు సెక్షన్లతో 100 మార్కుల ప్రశ్నపత్రాన్ని ప్రవేశపెట్టారు. ప్రశ్నల సంఖ్యను 34 నుంచి 37కు పెంచారు. భయం వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సన్నద్ధమైతే ఆంగ్లభాషలో అత్యధిక మార్కులు తెచ్చుకోవచ్చు.. తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించిన తర్వాత విద్యార్థులు తాము సొంతంగా లైన్ బై లైన్ చదివి అర్థం చేసుకోవాలి.. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పరీక్షలకు సన్నద్ధం కావాలని.. పెదకాకాని మండలం వెనిగండ్ల జడ్పీ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయురాలు పమిడిమర్రి పద్మ విద్యార్థులకు సూచించారు.

- ప్రశ్నపత్రం సెక్షన్ ఏలోని రీడింగ్ కాంప్రహెన్షన్‌లో ఈ సారి ప్రోజ్ లెసన్‌తోపాటు పోయమ్, సప్లిమెంటరీ రీడర్‌కు గతంలో కంటే ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చారు. ఇందులో 20(10+5+5) మార్కులకు 20 మార్కులు తెచ్చుకునే అవకాశం ఉంది.
- ఇందులో ప్రశ్న నెంబరు 16 స్టడీ స్కిల్స్‌లో పైచార్ట్, బార్ డయాగ్రమ్స్, ట్రీ డయాగ్రమ్స్, టేబుల్స్ రూపంలో సమాచారాన్ని ఇచ్చి దానిమీద ప్రశ్నలను అడుగుతారు. ఈ అంశాలపై కొంచెం శ్రద్ధ పెట్టి సాధన చేస్తే బీలో యావరేజ్ స్టూడెంట్స్ కూడా 5 మార్కులను సులభంగా సాధించగలరు.
- 17వ ప్రశ్నలో ఒక కథను, సంఘటనను లేదా జీవిత చరిత్రను ఇచ్చి దానిపై క్రోనోలాజికల్ ఆర్డర్‌లో అరెంజ్ చేయమని అడుగుతారు. ఇలాంటి వాటిని 10 నుంచి 20 వరకు ప్యాసేజీ సాధన చేస్తే 5 మార్కులను సులభంగా సాధించవచ్చు.
- సెక్షన్ బీలో ఈ సారి కొత్తగా 22వ ప్రశ్న కింద ఎడిటింగ్‌ను ప్రవేశపెట్టారు. వర్కుబుక్‌లో ఇచ్చిన ఎడిటింగ్‌ను సాధన చేస్తే 4 మార్కులను రాబట్టవచ్చు.
- పాస్ట్ హ్యాబిట్స్ లేదా స్టేటస్‌ను తెలియజేసే వాక్యంలో would లేదా used toను ఏ సందర్భంలో ఉపయోగించాలి అనే విషయంపై అవగాహన కలిగి ఉంటే రెండు మార్కులు సులభంగా వస్తాయి.
- noun modifiers అనే అంశాన్ని కూడా ఈసారి కొత్తగా ప్రవేశపెట్టారు. వకాబలరీ కింద అడిగే phrasal verb, idioms, matchingలో పూర్తి స్కోర్‌ను సాధించాలంటే పాఠ్య పుస్తకాలలో యూనిట్ల వారీగా ఇచ్చిన వాటిని సాధన చేస్తే మంచిది.
- సెక్షన్ డీ 35వ ప్రశ్న కింద conversation ను గతంలో లాగే prose lessons కు మాత్రమే పరిమితం చేయకుండా సప్లిమెంటరీ రీడర్‌కు కూడా అనుసంధానించారు. కాబట్టి విద్యార్థులు prose lessons, సప్లిమెంటరీ రీడర్‌లోని ప్రతి క్యారెక్టర్‌ను అధ్యయనం చేసి ఉండాలి.
- లెటర్ రైటింగ్, స్పీచ్ స్క్రిప్ట్ తయారీలో ప్రారంభం, ముగింపులో కామన్‌గా ఉండే అంశాలను సాధన చేసి, ప్రశ్నపత్రంలో ఇచ్చిన ఇన్‌పుట్స్ నుంచి ప్రధాన సారాంశాన్ని రాసి జోడిస్తే తక్కువ సాధనతో ఎక్కువ మార్కులను ప్రతి ఒక్కరు సులభంగా సాధించగలుగుతారు.
- చివరి ప్రశ్న 37లో సప్లిమెంటరీ రీడర్ నుంచి ఒక ప్యాసేజ్‌ను తీసుకుని అందులో అండర్ లైన్ చేసిన అంశాలకు అనుగుణంగా ప్రశ్నలను తయారు చేయాలి. ఈ ప్రశ్నలను వ్యాకరణ దోషం లేకుండా రాస్తే 10 కి 10 పూర్తి మార్కులను సాధించగలుగుతారు.
- సెక్షన్ సీ కింద అడిగే క్రియేటివ్ ఎక్స్‌ప్రెషన్స్‌కి ఇంటర్నల్ చాయిస్ ఉంటుంది. సులువుగా అనిపించే అంశాన్ని ఎంచుకుని సాధన చేస్తే మంచి మార్కులు సులభంగా సాధించే అవకాశాలున్నాయి.

# టీడీఆర్ బాండ్లపై.. విజిలెన్స్

(5వ పేజీ తరువాయి)

ఫీజులు చెల్లించకుండానే నేతల ఒత్తిడి మేరకు ప్లాన్లను అధికారులు మంజూరు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక అనధికారిక నిర్మాణాలకు లెక్కేలేదని సమాచారం. వాటికి రెవెన్యూ పరంగా పన్నులు కూడా సక్రమంగా విధించలేదని తెలుస్తుంది. ఇలా అనేక అంశాలపై రెండు నగర పాలక సంస్థలు, 14 మున్సిపా లిటీలలో విజిలెన్స్ అధికారులు విచారణ చేస్తున్నారు. ఆయా రికార్డులను తెప్పించుకుని పరిశీలిస్తున్నారు. గుంటూరు జిల్లా విజిలెన్స్ ఎస్పీ సూర్యశ్రావణకుమార్ ఆధ్వర్యంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు ప్రత్యేక టీములుగా ఏర్పడి మున్సిపాలిటీల్లో క్షేత్రస్థాయిలో దర్యాప్తు ప్రారంభించారు. రికార్డులను సమగ్రంగా పరిశీలిస్తున్నారు.

**గుంటూరులో భారీ స్కాం..**

గుంటూరులో నకిలీ టీడీఆర్ బాండ్లు, నకిలీ చలనాల కుంభకోణం గతంలో జరిగింది. దీనిపై దర్యాప్తు జరుగుతుండగానే 2022లో మరో స్కాంకు వైసీపీ నాయకులు, అప్పటి టౌన్ ప్లానింగ్ అధికారి తెర తీశారు. పెదకాకాని రోడ్డులోని బెస్ట్‌ప్రైస్ నుంచి జాతీయ రహదారి వరకు వయా పందులకాలనీ మీదగా రోడ్డు విస్తరణకు టౌన్‌ప్లానింగ్ అధికారులు శ్రీకారం చుట్టారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోయే బాధిత రైతులకు మస్కా కొట్టి టీడీఆర్ బాండ్లు జారీ చేసి కుంభకోణానికి పాల్పడ్డారు. ఈ క్రమంలో తక్కెళ్లపాడుకు చెందిన రైతులను ఒప్పించేందుకు అధికారులు ప్రయత్నించగా వ్యవహారం బెడిసికొట్టింది. అక్రమ బాండ్లకు తాము ఒప్పుకోమంటూ రైతులు నగరపాలక సంస్థ అధికారులకు ఎదురుతిరిగారు. దీంతో రూ.300 కోట్ల టీడీఆర్ బాండ్ల కుంభకోణం వెలుగుచూసింది. అప్పటి నుంచి రైతులకు వాస్తవంగా అందించాల్సిన టీడీఆర్ బాండ్లను కూడా ఇవ్వలేదు. దీనిపై కూడా విజిలెన్స్ అధికారులు నగర పాలక సంస్థలో తనిఖీలు చేపట్టారు.

● జీఎంసీలో 99వ బ్యాచ్ వేడుకలో ఎన్నారై డాక్టర్ పాదిల ప్రసాద్

## సంస్థ రుణం తీర్చుకోవడం
# హర్షణీయం

గుంటూరు(మెడికల్), డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): విద్యాబుద్ధులు నేర్పించి సమాజంలో ఉన్నత వైద్యులుగా తీర్చిదిద్దిన గుంటూరు వైద్య కళాశాల రుణం తీర్చుకునేందుకు పూర్వ విద్యార్థులు ముందుకు రావడం హర్షణీయమని ఎన్నారై డాక్టర్ పొదిల ప్రసాద్ తెలిపారు. గురువారం గుంటూరు వైద్య కళాశాల జింకానా ఆడిటోరియంలో 1999వ బ్యాచ్ పూర్వ విద్యార్థులు సిల్వర్‌జూబ్లీ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలో అతితక్కువ ఖర్చుతో వైద్య విద్య చదివే విద్యార్థులు భవిష్యత్తులో తాము వైద్యులుగా స్థిరపడిన తర్వాత మాతృసంస్థ రుణం తీర్చుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 99వ బ్యాచ్ విద్యార్థులు వైద్య కళాశాలకు రెండు బస్సులను విరాళంగా ఇవ్వడం సంతోషదాయకమన్నారు. సిల్వర్ జూబ్లీ వేడుకల్లో కలిసిన వారంతా ఒకరినొకరు ఆప్యాయయంగా పలుకరించుకుంటూ సందడిగా, ఆటపాటలతో గడిపారు. మహిళా వైద్యులు సంప్రదాయబద్ధంగా చీరలు ధరించి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. సాయంత్రం అమరావతిరోడ్‌లోని కన్వెన్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో తమకు వైద్య పాఠాలు బోధించిన గురువులను ఘనంగా సన్మానించారు.

**కోటి రూపాయల విరాళం ప్రకటన**

1999వ బ్యాచ్ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ సందర్భంగా కళాశాలకు కోటి రూపాయలు విరాళం ఇవ్వాలని నిర్ణయించారు. ఇప్పటికే ఈ బ్యాచ్ విద్యార్థులు రూ.75 లక్షలతో రెండు కొత్త బస్సులను విరాళంగా ప్రకటించారు. ఇందులో భాగంగా గురువారం ఒక బస్సును ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరాచారికి అందజేశారు. కళాశాల గ్రంథాలయంలో ఆధునికీకరణకు అయ్యే ఖర్చును భరించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. అమరావతి రోడ్డులోని జీఎంసీ మెన్స్ హాస్టల్‌లో రూ.8 లక్షలతో రెండు క్రికెట్ పిచ్‌లను కొత్తగా ఏర్పాటు చేయించారు. వైద్య విద్యార్థుల వసతి గృహంలో రెండు వాషింగ్ మెషిన్లను, వాలీబాల్ కోర్టు నెట్‌లను, క్రికెట్ కిట్లను అందజేశారు. మిగిలిన మొత్తాన్ని కూడా త్వరలో ఇతర అభివృద్ధి పనుల కోసం విరాళంగా అందజేస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. కార్యక్రమానికి 99వ బ్యాచ్‌కు చెందిన న్యూరోసర్జన్ డాక్టర్ భవనం హనుమా శ్రీనివాసరెడ్డి, డాక్టర్ పుణ్యాల శ్రీనివాసరెడ్డి సంధానకర్తలుగా వ్యవహరించారు.


జీఎంసీలో కలిసిన 99వ బ్యాచ్ పూర్వ విద్యార్థులు

## జూనియర్ కళాశాలల్లో..
# నిబంధనలకు తూట్లు

(5వ పేజీ తరువాయి)

దరఖాస్తుచేసిన ప్రాంతంలో కాకుండా ఇతర ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఆయా కళాశాలలకు నోటీసులు జారీ చేసి పెద్దమొత్తంలో జరిమానా విధించినట్లు తెలిపారు.

**నగరం, పట్టణాల్లోనే అత్యధిక ఉల్లంఘనలు....**

ఒకచోట అనుమతి తీసుకుని మరొక చోట తరగతులు నిర్వహిస్తున్న కళాశాలలు గుంటూరు, మున్సిపల్ పట్టణాల్లో అత్యధికంగా ఉన్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. గతంలో ఇలాంటి 15 కళాశాలల్ని ఒక్కో కళాశాలకు రూ. 2.50లక్షల చొప్పున జరిమానా విధించారు. మరోవైపు అనుమతి లేకుండా కళాశాలల్ని నిర్వహిస్తున్న విషయం కూడా వెలుగులోని రావడంతో ఆయా కళాశాలలకు రూ. 5లక్షల వరకు జరిమానా విధించారు. నగరంలో ఒక చోట కళాశాలకు అనుమతి తీసుకుని మేడికొండూరు, చినపలకలూరు, పెదపలకలూరు, నల్లపాడు శివారు, చల్లావారిపాలెం, గోరంట్ల తదితర ప్రాంతాల్లో కళాశాలల్ని నిర్వహిస్తున్నారు. అసలు 90శాతంపైగా ప్రైవేటు కళాశాలలకు ఆటస్థలాలు లేవని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. నగరంలోని అపార్టుమెంట్స్‌లో భారీగా అద్దెలు పెరగడం,నీరు ఇతర అవసరాల దృష్ట్యా కళాశాలల్ని శివారు ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇటువంటి కళాశాలల్లో పరీక్షా కేంద్రాలు పడినప్పుడు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్ ప్రయోగ పరీక్షలు, థియరీ పరీక్షల కేంద్రాలను నిలిపివేశారు. దీంతో కొత్తచోట గుర్తింపు వచ్చిన తరువాతే సంబంధిత కళాశాలలకు కేంద్రాలు కేటాయిస్తామని ఇంటర్ బోర్డు అధికారులకు స్పష్టం చేసినా తాజాగా షరామామూలుగానే కళాశాలలు వ్యవహరిస్తున్నాయి.

**ఇంటర్ బోర్డు నిబంధనలు ఇలా....**

ఒక కళాశాలను ఇతర ప్రాంతాలకు తరలించాలంటే అనేక నిబంధనలు ఉన్నాయి. ముందుగా ప్రభుత్వం కళాశాలకు మంజూరు చేసిన గుర్తింపు ఉత్తర్వులు చూపాలి. దీనితోపాటు అనుబంధ గుర్తింపు పత్రం అందజేయాలి. కళాశాలకు కట్టిన కార్పస్‌ఫండు కాపీని ఇవ్వాలి. అంతేకాకుండా కళాశాలను తరలించేందుకు కారణాలు సూచిస్తూ కళాశాల గవర్నింగ్‌బాడీ తీర్మానం ఉండాలి. తరలించేందుకు ఒక్కో కళాశాల పట్టణ ప్రాంతాల్లో అయితే రూ. 27వేలు, గ్రామీణ ప్రాంతంలో అయితే రూ.12వేలు ప్రభుత్వానికి చెల్లించాలి. భూమి భవనాలు, ఆటస్థలం, ప్రయోగశాల, అగ్నిమాపక ధ్రువీకరణ పత్రాలు ఉండాలి. అదేవిధంగా మెడికల్ అధికారి జారీచేసిన శానిటరీ ధ్రువీకరణ పత్రం, మున్సిపల్, కార్పొరేషన్, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎన్‌వోసీ మంజూరు చేయాలి ఇలా అనేక నిబంధనలు కళాశాల మార్పు సమయంలో పాటించాలని ఇంటర్ బోర్డు నిబంధనలు చెబుతున్నాయి. ఇవేవి పట్టించుకోకుండా ఇష్టా రాజ్యంగా కళాశాలల్ని నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇంటర్ బోర్డు అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేస్తేనే విషయం బహిర్గతమౌతుందని విద్యార్థి సంఘాలు చెబుతున్నాయి.

# నదిలో రోడ్డు తొలగింపు



● కాంట్రాక్టర్లకు హెచ్చరికలు జారీ చేసిన తహసీల్దారు

అచ్చంపేట, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోనూరు వద్ద కృష్ణా నదిలో ఇసుక తరలింపు కోసం వేసిన రోడ్డును గురువారం తహసీల్దార్ కే శ్రీనివాస్ తొలగించారు. గురువారం ఆంధ్రజ్యోతిలో నదిలోనే రోడ్డు అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు స్పందించిన తహసీల్దారు నదిలో ప్రవాహానికి అడ్డుగా వేసిన తూములను తొలగించారు. కోనూరు వద్ద నదిలో ఇసుక కాంట్రాక్టర్లు కిలో మీటరున్నరకు పైగా వేసిన తూములను తొలగించారు. అనుమతులు లేకుండా ఎక్స్‌కవేటర్లు, కాంట్రాక్టర్‌కు చెందిన ఏ వాహనమైనా నదిలోకి వస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. రెవెన్యూ సిబ్బందిని కృష్ణా నది వద్ద కాపలా ఉంచుతున్నట్టు తహసీల్దారు తెలిపారు. నదిలో రోడ్డు వేసే అధికారం ఎవ్వరికీ లేదని కాంట్రాక్టర్లను హెచ్చరించారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 98484 11050 99854 03281

## రెవెన్యూ సదస్సుకి 27 ఫిర్యాదులు

పెదనందిపాడు, డిసెంబరు, 19 (ఆంధ్రజ్యోతి) ః మండల పరిధిలోని పుసులూరులో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి 27 ఫిర్యాదులను స్వీకరించినట్లు తహసీల్దార్ శంకరబాబు తెలిపారు. భూసమస్యల పరిష్కారం ఏర్పాటు చేస్తున్న రెవెన్యూసదస్సులను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.

పురుగు మందు తాగి

## వ్యక్తి ఆత్మహత్య

తాడికొండ, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తాడికొండ మండలం బండారుపల్లి గ్రామంలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బండారుపల్లి గ్రామానికి చెందిన జోలపురి శంకరరావు (45)లు వ్యవసాయ పనులు చేసుకుంటు కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొంత కాలంగా ఆర్థిక సమస్యలతో సతమతం అవుతున్నాడు. ఈ క్రమంలో బుధవారం అర్ధరాత్రి గ్రామంలోని పొలాల్లోకి వెళ్లి పురుగుల మందు తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శంకరరావు మృతి చెందాడు. భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాడికొండ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ జోజి తెలిపారు.

ధనుర్మాస ఉత్సవాల్లో

## నాల్గవ పాశురం

మంగళగిరి సిటీ, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): యదుకుల తిలక రత్న ట్రస్టు ఆధ్వర్యంలో మంగళగిరి బాపూజీ విద్యాలయంలో జరుగుతున్న ధనుర్మాస వ్రత మహోత్సవాల్లో గురువారం త్రిదండి చినజీయర్ స్వామి నాల్గవ పాశురాన్ని భక్తులకు వివరించారు. వాన దేవుడు ఎలా వర్షించాలి అనే విషయమై గోదాదేవి ఎంత అద్భుతంగా, వైజ్ఞానికంగా ఆదేశించిందో, ప్రార్థించిందో తెలియజేశారు. శ్రీమాన్ నేపాల్ కృష్ణమాచార్య స్వామి భాగవతం గురించి సంగ్రహంగా భక్తులకు వివరించారు. అనంతరం గోదాదేవి అమ్మవారికి అష్టోత్తరం, తీర్థ ప్రసాద గోష్ఠి, భక్తులకు మంగళాశాసనాలు అందించారు. గుంటూరు, విజయవాడ ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారికి సారెను సమర్పించారు. ఈ కార్యక్రమంలో చినజీయర్ స్వామి ఆశ్రమ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు, వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వే నిష్పక్షపాతంగా జరగాలి

పెదనందిపాడు, డిసెంబరు, 19 (ఆంధ్రజ్యోతి) ః గ్రామాల్లో నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించాలని డీఎల్పీవో కే. శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని అన్నపర్రు, కొప్పర్రులో నిర్వహిస్తున్న భూ సర్వే కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎల్పీవో మాట్లాడుతూ గ్రామ కంఠంలో ఉన్న ఇళ్ల స్థలాలను గతంలో డ్రోన్ ద్వారా సర్వే చేశామని, ఆ మ్యాప్ ఆధారంగా గ్రామ కంఠంలో ఉన్న ఇళ్ల స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఈవోపీఆర్డీ వర్ధిని, కార్యదర్శులు అపర్ణ, శోభన్, సిబ్బంది ఉన్నారు.

# ప్లాట్ల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి

● సీఆర్డీఏ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి



మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ పద్మావతి

తుళ్లూరు, డిసెంబరు 19:(ఆంధ్రజ్యోతి) రాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన రైతుల ప్లాట్ల రిజిస్ట్రేషన్‌ను వేగవంతం చేయాలని తుళ్లూరు 1, 2, నెక్కల్లు, అవనంతరం యూనిట్ డిప్యూటీ కలెక్టర్ పెద్యాల పద్మావతి ఆదేశించారు. గురువారం తుళ్లూరు సీఆర్డీఏ ప్రాంతీయ కార్యాలయంలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్‌లు, కంప్యూటర్ ఆపరేటర్‌లు, ఫిసిలిటేటర్స్‌తో ఆమె సమావేశం నిర్వహించారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇంకా వేగవంతంగా జరగాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయాల్సిన రైతులకు సమాచారం అందించి, పత్రాలన్నీ జాగ్రత్తగా తనిఖీ చేసి వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. తుళ్లూరు సీఆర్డీఏ కార్యాలయంలోనే రెండు రిజిస్ట్రేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల ప్లాట్ల రిజిస్ట్రేషన్లను అధికారులు చేస్తున్నట్టు పద్మావతి తెలిపారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి రైతులు జాప్యం చేయకుండా వెంటనే పూర్తిచేసుకోవాలని ఆమె సూచించారు. సమావేశంలో తహసీల్దార్ రవి కుమార్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది పలువురు ఉన్నారు.

ఎల్‌టీ నెంబరు రిజిస్ట్రేషన్‌లలో

## సమస్యల పరిష్కారానికి కృషి

వట్టిచెరుకూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల పరిధిలో దీర్ఘకాలికంగా, అలాగే గతంలో నిర్వహించిన భూ రీసర్వే సందర్భంగా రైతులు ఎదుర్కొన్న సమస్యల పరిష్కారానికి, ప్రస్తుతం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు చక్కటి వేదిక అని జేసీ ఏ భార్గవ్ తేజ అన్నారు. మండలంలోని వింజనంపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జేసీ పాల్గొన్నారు. ఎల్‌పీ నెంబరు రిజిస్ట్రేషన్‌లో ఎదురవుతున్న సమస్యలను రిజిస్ట్రేషన్ శాఖ వారి దృష్టికి తీసుకువెళితే శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై స్థానికులు జేసీకి అర్జీలను అందజేశారు. కార్యక్రమంలో డీటీ దరియాలి, ఇన్‌చార్జి ఆర్‌ఐ ఆదినారాయణ, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

## లక్ష్యసాధనతోనే విజయం

● ప్రెషర్స్ డేలో అతిథుల సందేశం

వట్టిచెరుకూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : ప్రతి విద్యార్థి తొలిదశ నుంచి భవిష్యత్ లక్ష్యాన్ని ఎన్నుకోవటం ద్వారానే ఉన్నత శిఖరాలను అందుకో గలుగుతారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి, సౌత్ డీఎస్పీ పీ.మల్లికార్జునరావు విద్యార్థులకు సూచించారు. మండలంలోని ఐదవ మైలు సమీపంలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్‌కళాశాలలో గురువారం ప్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే, డీఎస్పీలు మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్‌పై దిశానిర్దేశం చేస్తూ తగిన సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా కళాశాల ఛైర్మన్ చందు రామారావు, కరస్పాండెంట్ చందు విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ డాక్టర్ డీవీవీఎస్ ఫణికుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఏ.కిరణ్‌కుమార్, డైరెక్టర్ చందు రవికుమార్, సీఐ రమా నాయక్, వివిధ శాఖల విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## శబరిమల ఆలయానికి పచ్చళ్లు..

తాడేపల్లి, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఎంటీఎంసీ పరిధిలోని చిర్రావూరు గ్రామానికిచెందిన విజయ పికిల్స్ అధినేత కాటూరి రాము శబరిమల అయ్యప్పస్వామి దేవస్థానానికి రూ.6.5 లక్షల విలువ చేసే రెండున్నర టన్నుల అన్నిం ^కాల పచ్చళ్లను గురువారం రాత్రి ప్రత్యేక వాహనం ద్వారా పంపించారు. ఈ సందర్భంగా విజయ పికిల్స్ అధినేత కాటూరి రాము మాట్లాడుతూ గత 36 ఏళ్లుగా ప్రజల అభిరుచి మేరకు పచ్చళ్లు తయారు చేస్తున్నామని గతంలో తిరుమల దేవస్థానానికి పచ్చళ్లు పంపామని, ఇప్పుడు శబరిమలకు పంపించడం ఆనందంగా ఉందన్నారు.

పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శికి

## ఏసీసీ కార్మికుల వినతి పత్రం

తాడేపల్లి టౌన్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలశాఖ ముఖ్య కార్యదర్శి యువరాజ్‌ను ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఏసిసి సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఏసిసి కంపెనీలో పనిచేసిన 330 మంది కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని నష్టపరిహారం చెల్లించాలని కోరారు. సిమెంటు కర్మాగారానికి ఇప్పటికీ 130 ఎకరాలకుపైగా భూములున్నాయని యువరాజ్ దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ కార్మిక కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా ఆర్థిక బాధలతో అల్లాడుతున్నారని వారి సమస్య పరిష్కరించాలని కోరారు. పరిశీలించి న్యాయం చేస్తానని యువరాజ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నేతలు పాల్గొన్నారు.

## సీపీఐ శతాబ్ది ఉత్సవాలు...

తాడేపల్లి టౌన్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): భారత కమ్యూనిస్టుపార్టీ 1925లో భారతదేశంలో ఆవిర్భవించిందని ఈ నెల 26వ తేదీకి శతవసంత ఉత్సవాలు పూర్తి చేసుకోనుందని, ఈ సందర్భగా నిర్వహించే శతాబ్ది ఉత్సవాలు జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య కోరారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న దేశవ్యాప్తంగా జరిగే ఉత్సవాల్లో భాగంగా తాడేపల్లి పట్టణంలో ఉత్సవాలును పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కేంద్ర మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలు

## తీవ్ర అభ్యంతరకరం

మంగళగిరి సిటీ, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి షేక్ సలీమ్ అన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళగిరి తాలూకా సెంటరులోని అంబేద్కర్ విగ్రహానికి గురువారం కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సలీమ్ మాట్లాడుతూ కోట్లాది మంది భారతీయులు, అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక అయిన అంబేడ్కర్‌ను అవమాన పరిచేలా మాట్లాడిన అమిత్‌షా దేశప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రామనాథం పూర్ణచంద్రరావు, నేతలు గుజ్జర్లపూడి జాన్‌బాబు, రేమిణిశెట్టి హనుమంతరావు, ఏలే హేమసుందరరావు, దామర్ల మల్లేశ్వరరావు, చిలకా కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

**తాడేపల్లి టౌన్, (ఆంధ్రజ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని అవమానించిన కేంద్రమంత్రి, బీజేపీ నేత అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలని, అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కేవీపీఎస్, సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేశారు. పార్లమెంట్‌లో జమిలి ఎన్నికల బిల్లు వీగిపోయిన నేపథ్యంలో రాజ్యాంగంపై దాడిచేశారని సీపీఎం నేతలు ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా సీపీఎం కార్యదర్శి పాశం రామారావు, సీనియర్ నేత జొన్నా శివశంకర్, బూరగ వెంకటేశ్వర్లు, పల్లె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తం

మంగళగిరి, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మంగళగిరి రూరల్ సీఐ వై.శ్రీనివాసరావు సూచించారు. మంగళగిరి మండలం కురగల్లు గ్రామంలోని అమృత యూనివర్సిటీలో గురువారం సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహనాసదస్సు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియాలో వచ్చే ఫోన్ కాల్స్, లింకుల పట్ల అప్రమత్తంగా వుండాలని, విజ్ఞప్తి చేశారు. సదస్సులో మంగళగిరి రూరల్ సీఐ చిరుమామిళ్ల వెంకట్, అమృత యూనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాదెండ్లకి సీనియర్ సైంటిస్ట్ అవార్డు

తాడికొండ, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): లాం చలపతి ఫార్మసీకళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావుకు సీనియర్ సైంటిస్ట్ అవార్డు వరించింది. గురువారం మాంగల్యతాన్ యూనివర్సిటీ 18వ వార్షికోత్సవం సందర్భంగా జార్ఖండ్ ఉషామార్టిన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ముధులికా కౌశిక్, యుఎస్ఏ యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్ జార్జియ డైరెక్టర్ ప్రొఫెసర్ స్వామిమృతినిటీ, మాంగల్యతాన్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కే.ఆర్.ఎస్. సాంబశివ చేతుల మీదుగా అవార్డును నాదెండ్ల రామారావు స్వీకరించారు. ఈ సందర్భంగా రామారావును లాం చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ వై.వీ.ఆంజనేయులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.



సెమీ క్రిస్మస్ వేడుకలలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

## క్రీస్తు మార్గం అనుసరణీయం

● సెమీ క్రిస్మస్ వేడుకల్లో తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

తుళ్లూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): క్రీస్తు మార్గం అనుసరణీయమని, తోటి వారిని ప్రేమించాలన్న క్రీస్తు బోధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అన్నారు. రాజధాని అమరావతి దళిత జేఏసీ ఆధ్వర్యంలో లింగాయపాలెం సీడ్ యాక్సెస్ రోడ్డులో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. క్రీస్తు రాకను సూచిస్తూ దళిత జేఏసీ నేతలు బాణా సంచా పేల్చారు. పాదర్ ఫ్రాన్సిస్ దేవుని వాక్యం వినిపించారు.

**సైతాన్‌ని పారద్రోలాం..** రాజధాని అమరావతి రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేసిన జగన్‌రెడ్డి అనే సైతాన్‌ను పారద్రోలామని దళత బహుజన ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు మేళం భాగ్యారావు అన్నారు. రాష్ట్ర రాజధాని విషయంలో ఎప్పుడైతే మూడు ముక్కలాటను మొదలెట్టారో, అప్పుడే దేవుడు వైసీపీ పతనాన్ని ప్రారంభించాడన్నారు. కార్యక్రమం దళిత జేఏసీ నేతలు, సూర్తి రవి, జొన్నకూట ఏడుకొండలు, చేకూరి రవి, గిత్తంఅనిల్, రైతు జేఏసీ సమన్వయ కమిటి సభ్యుడు పువ్వాడ సుధాకరరావు, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కేఎల్‌యూలో అంతర్జాతీయ సదస్సు

తాడేపల్లి, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): కేఎల్ డీమ్డ్ యూనివర్సిటి భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ సదస్సును గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సదస్సులో దేశ విదేశాలకు చెందిన పలువురు భౌతిక శాస్త్రవేత్తలు పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సుకి కేఎల్‌యూ భౌతికశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కే.స్వప్న ఛైర్మన్‌కాగా, డాక్టర్ ఎస్ షణ్ముగన్ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రో చాన్సలర్ డాక్టర్ కెఎస్ జగన్నాథరావు, ఎఫ్ ఈడీ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణారెడ్డి, ముఖ్య అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఇజ్రాయేలు దేశానికి చెందిన ఎరియల్ యూనివర్సిటి పరిశోధకులు డాక్టర్ కే.చిన్నయ్య, అమెరికా నుంచి ప్రసాద్ జాలాదిలతో పాటు దక్షిణ కొరియా తదితర దేశాల నుంచి పరిశోధకులు భౌతిక శాస్త్రంలోని నానో టెక్నాలజీ గురించి వివరించారు.

సదస్సు ఛైర్మన్ డాక్టర్ కే. స్వప్న మాట్లాడుతూ విద్యుత్ నిల్వలకు నానో టెక్నాలజీ సామర్థ్యం, మెరుగుపరడచంపై పరిశోధనలు దానిపై చర్చలను ప్రోత్సహించడం ఈ సదస్సు లక్ష్యమని తెలి పారు. కన్వీనర్ డాక్టర్ ఎస్ షణ్ముగన్ మాట్లాడుతూ ప్రపంచ ఇంధన సవాళ్లను పరిష్కరించేటప్పుడు పర్యావరణంపై దుష్ఫలితాల ప్రభావాన్ని తగ్గించే స్థిరమైన సూక్ష్మ పదార్థాలను అభివృద్ధి చేయడంపై అవగాహన కల్పించారు. విద్యుత్ నిల్వ సాంకేతికతలలో నానో మెటీరియల్స్ కొత్త పురోగతులు, ఆచరణాత్మక అప్లికేషన్లు అని అన్నారు. కార్యక్రమంలో వీసీ డాక్టర్ పార్థసారధి, ప్రో చాన్సులర్ డాక్టర్ కెఎస్ జగన్నాధరావు, ప్రోవీసీలు తదితరులు పాల్గొన్నారు.

**డాక్యుమెంట్స్ పోయినవి**

గుంటూరు జిల్లా, గుంటూరు ఈస్ట్ మండలం, ఓల్డ్ గుంటూరు కాపురస్తులైన **పసుపులేటి నాగేశ్వరరావు** గారి భార్య **పసుపులేటి మాణిక్యమ్మ** అను నేను ది.**13-12-2024** శుక్రవారంన విశదల నుండి పేరేచర్లకు ఆటోలో వెళ్లుచుండగా విశదల గ్రామ డి. నెం: 105-బీ-1రు. **య.1-00** సెంట్లు భూమి కాలాకు డాక్యుమెంట్ నెం: **4265/1966** గుంటూరు రిజిస్ట్రేషన్ గల నాకు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. దొరికినవారు దయచేసి ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు. సంప్ర: **పసుపులేటి మాణిక్యమ్మ,** డోర్. నెం : 16-22-4రు, ఓల్డ్ గుంటూరు, గుంటూరు ఈస్ట్ మండలం, గుంటూరు జిల్లా.

Ph: 95050 70643




OUR STORES

Our Customer Care ✆ 0863-2268838

GUNTUR : Opp. Incometax Office, Lakshmipuram ✆ 0863-2226463, Mahatma Gandhi Inner Ring Road, ✆ 9246655559, Chandana Brothers Complex, Jinna Tower, ✆ 0863-2226464, Haier Exclusive Showroom, Revenue Complex ✆ 0863-2345559, L.G. Best Shopee, ✆ 0863-2336464, Arundelpet, Main Road ✆ 0863-2217717, 27 VIJAYAWADA : Main Road, Poranki ✆ 0866-2499008, 2499009, Bhavanipuram, Swathi Theatre, Road, Sivalayam Center, ✆ 0866-2414193, 2414194, Eluru Road, Gunadala, VIJAYAWADA, ✆ 0866-2999922 MACHILIPATNAM : Opp. Raithu Bazar ✆ 9182053171, TIRUVURU : Ganesh Bomma Centre ✆ 8121437111, NUZIVIDU : Main Road, Near Municipal office, ✆ 7396476111 MANGALAGIRI : RR Towers, Near Old Bus Stand, ✆ 08645-233664 TENALI : Opp. Saibaba Temple Bose Road, ✆ 08644-226337, Gandhi Chowk, ✆ 08644-238827, 47 ONGOLE : Near Power Office, Prasanna Nilayam, Kurnool Road, ✆ 08592-282620, 282621, Old LIC Office Building, G.T. Road, Ramnager, ✆ 08592-282818 CHILAKALURIPET : Sai Karthik Citi Centre, G.T. Road, ✆ 9640755559, 9640855559 NARASARAOPET : Bank Street, Arundelpet, ✆ 08647-222559, 229559, PIDUGURALLA : Pillutla Road, ✆ 9182053174, AMARAVATHI : Main Road, Beside Church, ✆ 9182053161, PONNURU : G.B.C. Road, Beside Sajja Chandramouli Hospital, ✆ 7093335111 BAPATLA : College Road, Bapatla, ✆ 08643 - 220017 JAGGAYYAPETA : Kodhada Road, Jaggayyapeta, ✆ 9642559111, 7396476111

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292

## మున్సిపల్ కార్యాలయంలో నాలుగు పోస్టులు భర్తీ

తెనాలి, మారీసుపేట, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న నాలుగు పోస్టులను భర్తీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న గురువారం తెలిపారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులలో అటెండర్, పారిశుధ్య కార్మికులుగా వారిని నియమించినట్లు కమిషనర్ తెలిపారు.

## ఇసుక లభ్యత, ధర తగ్గుదలతో...
# ఊపందుకున్న నిర్మాణరంగం

- కూటమి ప్రభుత్వ ఉచిత ఇసుక పాలసీతో గృహ నిర్మాణదారుల్లో సంతోషం
- కూలీలకు చేతినిండా పని
- రూ.2 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఆదా

తెనాలి అర్బన్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానంతో గృహ నిర్మాణదారుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. నిర్మాణ రంగం ఒక్కసారిగా ఊపందుకుంది. కూలీలకు చేతినిండా పని దొరుకుతుండటంతో కూటమి ప్రభుత్వ విధానాలపై హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. తెనాలి పట్టణంతో పాటు పలు గ్రామాలకు ఉచిత ఇసుక పాలసీతో ట్రాక్టర్ ఇసుక రూ.2500లకే చేరుతోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ ధర రూ.7500 పలికింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి మూడేళ్ల ఇసుకను బంగారంలా చేయడంతో నిర్మాణదారులతోపాటు ఆ రంగంపై ఆధారపడి ఉన్న అన్ని రకాల కార్మికులు, కూలీలు నానాఇక్కట్లు పడ్డారు. కొల్లిపర సమీపంలోని రీచ్‌ల నుంచి, కొల్లూరు సమీపంలోని రీచ్‌ల నుంచి పట్టణంతో పాటు డివిజన్‌లోని పలు ప్రాంతాలకు ఇసుక తక్కువ ధరకే లభిస్తోంది. ఎవరికైనా సొంత వాహనం ఉంటే నదీ తీరానికి వెళ్లి లోడింగ్ చేసుకునే సౌలభ్యం కూడా ప్రభుత్వం కల్పించింది. రీచ్‌ల నుండి ఆరు టన్నుల ఇసుక అతి తక్కువ ధరకు లభిస్తుండటంతో ఇళ్ల నిర్మాణాన్ని ఉత్సాహంగా ప్రారంభించారు. సామాన్యుడు ఓ మాదిరి ఇంటిని కట్టుకుంటే 20ట్రాక్టర్ల వరకు ఇసుక అవసరం అవుతుంది. ఇందుకు రూ.50వేలు ఖర్చు అవుతుండగా గత ప్రభుత్వ హయాంలో రూ.లక్షన్నర వరకు వ్యయం చేయాల్సి వచ్చింది. దీంతో రూ.లక్ష నుంచి రూ.10 లక్షల వరకు చిన్న, పెద్ద నిర్మాణాలకు ఒక్క ఇసుక వల్ల ఆదా ఆయ్యేలా ప్రభుత్వ నిర్ణయం దోహదపడింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో రీచ్‌ల వద్ద దందాల కారణంగా, కృష్ణానదికి వరదలు రావడం వల్ల ట్రక్కు రూ.4వేలు వరకు పలికిన ఇసుక ధర ప్రస్తుతం రూ.2500లకు పడిపోయింది. దీంతో ఇసుక కోసం నిర్మాణదారులు ఎదురు చూడాల్సిన, నిల్వ చేసుకోవాల్సిన అవసరం లేకుండా పోయిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇసుక రేటు ఎంత అవుతుందో అని భయపడిన నిర్మాణదారులు ఖాళీ స్థలాలకు అద్దె చెల్లించి మరీ ఇసుక నిల్వ చేసుకున్నారు. ఎన్నికల ముందు నిర్మాణాలు ప్రారంభించిన వారంతా ట్రాక్టర్ ఇసుక రూ.4 వేలకు పైగా కొనుగోలు చేసి నిల్వ చేశారు. ప్రస్తుతం ధర తగ్గిపోవడంతో అనవసరంగా నిల్వ చేసుకున్నవారు విచారిస్తున్నారు. అందుబాటులోకి ఇసుక రావడంతో నిర్మాణ రంగంలో అన్ని రకాల కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన స్టీల్, సిమెంట్, పైపులు, కరెంటు సామగ్రి, పెయింట్లు విక్రయించే దుకాణాల్లో కూడా అమ్మకాలు పెరిగాయని దుకాణదారులు సంతోషపడుతున్నారు.


నిర్మిస్తున్న ఇళ్ల ముంగిట పోసిన ఇసుక రాశులు

### ప్రభుత్వ విధానం హర్షణీయం: రాజు



కూటమి ప్రభుత్వ విధానం నాలాంటి వారికి ఎంతో ఆనందాన్నిచ్చింది. సామాన్యుడు ఇల్లు కట్టుకోవాలంటే గత ప్రభుత్వ హయాంలో ఇసుక ధర కొనలేని స్థాయికి చేరింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన ఉచిత ఇసుక విధానం వల్ల నేను నిర్మిస్తున్న చిన్న ఇంటికి ఎంతో కొంత ఆదా అవ్వడం సంతోషంగా ఉంది. సిమెంట్, స్టీల్, మెటల్ కూడా అందుబాటులో ఉండటంతో ఇంటి నిర్మాణ వ్యయం సామాన్యులు భరించేలానే ఉంది.

### ట్రాక్టర్ ఇసుక రూ.2400లకే లభ్యం: రాము



ట్రాక్టర్ ఇసుక రూ.2400లకు లభిస్తోంది. నందులపేటలో ఇంటి నిర్మాణాన్ని ఆనందంగా చేపట్టా. పరిపాలనాదక్షుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలతో సామాన్యులు ఇంటి నిర్మాణానికి ముందుకు వస్తున్నారు. తాను కట్టుకునే ఇంటికి తగ్గిన ఇసుక ధర కారణంగా రూ.2లక్షల వరకు ఆదా అవుతుందని భావిస్తున్నా. లోడింగ్, ట్రాక్టర్ బాడుగలతోనే ఈ ధరకు ఇసుక ఇంటికి చేరుతోంది. సొంత ట్రాక్టర్ ఉంటే లోడింగ్, డీజిల్ ఖర్చులతో మరింత తక్కువకే ఇసుక ఇంటికి చేరుతుంది.

## జేఎంజేలో జాతీయ వినియోగదారుల దినోత్సవం

తెనాలి, మారీసుపేట, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక చెంచుపేటలోని జేఎంజే కళాశాలలో గురువారం జాతీయ వినియోగదారుల దినోత్సవంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ షైనీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా పొలిటికల్ సైన్స్ హెచ్‌వోడీ విశ్రాంతమ్మ పాల్గొన్నారు. వినియోగదారుల హక్కులు, సేవల నాణ్యత, ధర, ప్రమాణం, స్వచ్ఛత, సామర్థ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కామర్స్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ డాక్టర్ సాంబశివుడు, డాక్టర్ సుధాకరయ్య, వనజ తదితరులు పాల్గొన్నారు.

## దళిత గోష కావ్య పుస్తకం ఆవిష్కరణ

కొల్లిపర, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం కొల్లిపరలో దళిత గోష కావ్యం పుస్తకాన్ని గురువారం ఆవిష్కరించారు. దళిత ఉద్యమనేత కనపర్తి ఏసురత్నం ప్రథమ వర్ధంతి సందర్భంగా సాహితీ ప్రముఖులు డాక్టర్ నూతక్కి పూర్ణప్రజ్ఞాచారి రచించన దళిత గోష కావ్య పుస్తకాన్ని డాక్టర్ ఎం.స్వర్ణలతాదేవి, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్స్ చల్లపల్లి స్వరూపరాణి, పిల్లి విద్యాసాగర్, కనపర్తి అబ్రహంలింకన్, వైస్‌చాన్సలర్ గుజ్జర్లమూడి కృపాచారి, తెనాలి బార్‌కౌన్సిల్ అధ్యక్షుడు బేతాళ ప్రభాకర్, క్రాంతి, యండ్రపాటి అశోక్‌కుమార్, కనపర్తి బెన్‌హర్‌బాబులు ఆవిష్కరించారు.

## అంతర్జాతీయ అబాకస్ పోటీల్లో తెనాలి విద్యార్థిని ప్రతిభ


ట్రోఫీతో నిర్విఘ్న

తెనాలి అర్బన్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ స్థాయిలో జరిగిన అబాకస్ పోటీల్లో పట్టణానికి చెందిన విద్యార్థిని కేశినేని నిర్విఘ్న రెండో స్థానం సాధించింది. నాజరుపేట సెయింట్ జాన్స్ స్కూల్‌లో చదువుతున్న బాలిక ఈ నెల 14, 15 తేదీల్లో ఢిల్లీలో జరిగిన పోటీల్లో పాల్గొంది. ఐఎల్‌సీలో రెండో స్థానం, ఎన్‌ఎల్‌సీలో మెరిట్ కైవసం చేసుకుంది. బాలికను ఉపాధ్యాయులు అభినందించారు.

## రోశయ్య నిజాలు చెప్పి క్షమాపణలు కోరాలి: కొల్లా


పొన్నూరు టౌన్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కిలాడి మాటలు మాని నిజాలు ఒప్పకొని పశ్చాత్తాపం ప్రకటిస్తే ప్రజలు క్షమిస్తారని సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్య చౌదరి గురువారం అన్నారు. ధూళిపాళ్ల నరేంద్రకుమార్ కుటుంబంపై సోషల్ మీడియా ద్వారా అసత్య కథనాలు ప్రచారం చేయించిన కేసులో మాజీ ఎమ్మెల్యే తన తప్పులేదని అనటం సిగ్గుచేటు అన్నారు. వైసీపీకి చెందిన నిందితులు ధూళిపాళ్ల కుటుంబంపై పలుమార్లు చేసిన వ్యాఖ్యలను రోశయ్య బహిరంగంగా ఎందుకు ఖండించలేదో చెప్పాలన్నారు. వైసీపీలో క్రియాశీలకంగా ఉండి పోస్టులు పెట్టించి, ఇప్పుడు తనకు సబంధం లేదని చెప్పడం రోశయ్య నైజం తెలియజేస్తుందన్నారు. ప్రజా ప్రతినిధిగా వందల కోట్లు అక్రమాలకు పాల్పడి ఘోర పరాజయం తర్వాత బోర్డు మార్చినంత మాత్రాన చేసిన ద్రోహాలు పాపాలు తొలగిపోవన్నారు.

## మొక్కజొన్న విత్తన కంపెనీపై రైతుల ఫిర్యాదు

పొన్నూరు టౌన్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మొక్కజొన్న విత్తన కంపెనీపై పొన్నూరు మండలంలోని రైతులు వ్యవసాయ శాఖ అధికారులు గురువారం ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని చింతలపూడి, మాచవరం, ములుకుదురు, నండూరు, కసుకర్రు తదితర ప్రాంతాలకు చెందిన రైతులు సిజెంబటా కంపెనీకి చెందిన 7884 రకం విత్తనాలను రబీలో మొక్కజొన్న సాగుకు కొనుగోలు చేసి నాటారు. అయితే ఈ విత్తనాలు మొలకెత్తలేదని రైతులు ఫిర్యాదులో పేర్కొన్నారు. విత్తన కంపెనీ వల్లన రైతులు తీవ్రంగా నష్టపోయ్యారని న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కంపెనీపై చర్యలు తీసుకొని నష్టపరిహారం ఇప్పించాల్సిందిగా ఏడీఏ వి.రామకోటేశ్వరి, ఏవో దేగల వెంకట రామయ్యను కోరారు.

## 'టీడీపీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయండి'

తెనాలి రూరల్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఓ యజ్ఞంలా భావించి వేగవంతం చేయాలని టీడీపీ పట్టణ, మండల అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, కేసన కోటేశ్వరరావులు పిలుపునిచ్చారు. గురువారం పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదుపై పార్టీ నాయకులతో చర్చించారు. సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




● తెనాలి రూరల్: పాస్టర్స్ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ఉదయం 11.30 నుంచి నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ కార్యాలయ వర్గాలు ఓ ప్రకటలో తెలిపారు.

● తెనాలి, మారీసుపేట: స్థానిక మార్కెట్ సెంటర్‌లో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు మెప్మా బజార్‌లు అందుబాటులో ఉంటాయని ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# దండమూడిలో తేనె పరిశ్రమ అభివృద్ధికి సహకారం
ఎమ్మెల్యే ధూళిపాళ్ళ


తేనె రైతుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

పొన్నూరు టౌన్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): దండమూడిలోని అత్యధిక రైతులు ఆధారపడిన తేనె పరిశ్రమ అభివృద్ధికి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తెలిపారు. గురువారం దండమూడిలో తేనె పరిశ్రమపై ఆధారపడిన రైతులతో నరేంద్ర కుమార్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్డీఏ ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టు వంటి పలు ప్రభుత్వ శాఖల అధికారులు తేనె పరిశ్రమ అభివృద్ధికి అందిస్తున్న ప్రభుత్వ సహకారంపై వివరించారు. పలువురు రైతులు మాట్లాడుతూ దండమూడిలో 45 కుటుంబాలు తేనె పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు. అయితే తాము ఉత్పత్తిచేసిన తేనెకు మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడం వల్ల తాము ఉత్పత్తిచేసిన తేనె దళారులకు అమ్మి నష్టపోతున్నట్లు చెప్పారు. అంతేకాకుండా తేనెపెట్టె ఏడాదికి మించి పనిచేయడం లేదని కొత్తవి కొనాలంటే ఆర్థికభారం పడుతోందన్నారు. తేనె ప్రాసెసింగ్ యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం రాయితీలు ఇవ్వాలని కోరారు. అలాగే తేనె ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుచేస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కాలాలను బట్టి తేనె ఉత్పత్తి ఉంటుందన్నారు. శీతాకాలంలో ఉత్పత్తి అయ్యే తేనెలో తేమ శాతం ఎక్కువగా ఉండి ధర లభించడం లేదన్నారు. తేమశాతం తగ్గించే యంత్రాలను సమకూర్చాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ తేనె ఉత్పత్తిచేసే రైతులు ఒక సంఘంగా ఏర్పడి ముందుకువస్తే మేలైన ఆదాయం చూపిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లు ప్రోత్సహిస్తున్నందున రైతులు సంఘంగా ఏర్పడితే అధిక రాయితీలు లభిస్తాయన్నారు. దండమూడి ప్రాంతంలో ఉత్పత్తి చేసే తేనెకు బ్రాండింగ్ సౌకర్యం కల్పించి ప్రభుత్వం ద్వారా విక్రయించే ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. రైతులు నాణ్యమైన ఉత్పత్తిని అందించేలా కృషి చేయాలని కోరారు. సమావేశంలలో డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి విజయలక్ష్మి, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సుభాష్, నాబార్డ్ డీడీఎం శరత్, కేవీఐబీ అడిషనల్ డైరెక్టర్ రషీద్, బ్యాంక్ లింకేజ్ డైరెక్టర్ కేశవ్‌కుమార్, లైవ్ లీ హుడ్ బీఆర్వో రాంబాబు, ఏపీఎం జోయబాబు గురు ప్రసాద్, అరుణ తదితరులతో పాటు తేనె రైతులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారానికి కృషి

● గుడివాడ రెవెన్యూ గ్రామసభలో తహసీల్దార్ గోపాలకృష్ణ


గ్రామ సభలో రైతుల సమస్యలు తెలుసుకుంటున్న తహసీల్దార్ గోపాలకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ ఉదయ్‌కుమార్, సర్పంచ్ రాకేష్ తదితరులు

తెనాలి రూరల్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సభల ద్వారా తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి నిర్ణీత సమయంలోపు పరిష్కరిస్తామని తహసీల్దార్ గోపాలకృష్ణ చెప్పారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సభల్లో భాగంగా గురువారం మండలంలోని గుడివాడలో స్పెషల్ ఆఫీసర్ ఉదయ్‌కుమార్, తహసీల్దార్ గోపాలకృష్ణ, గ్రామ సర్పంచ్ యడ్లపాటి రాకేష్‌లు కలిసి గ్రామంలో రైతుల సమస్యలను తెలుసుకుని వారి నుంచి 12 అర్జీలను స్వీకరించారు. అందులో 5 మ్యుటేషన్‌కు రాగా మరో 5 సర్వేకి 2 దేవదాయశాఖ భూములకు చెందినవిగా వచ్చాయి. కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు, పలువురు రైతులు పాల్గొన్నారు.


దొప్పలపూడి రెవెన్యూ సదస్సులో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ జియావుల్ హక్

● కొల్లిపర: భూ సమస్యలు పరిష్కరించడం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ సిద్ధార్థ అన్నారు. గురువారం మండల పరిధిలోని అత్తోటలో జరిగిన రెవెన్యూ సదస్సును ఆయన పాల్గొని రికార్డులను పరిశీలించారు. రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ భూమికి సంబంధించిన సమస్యలను రైతులు దరఖాస్తు రూపంలో తెలియజేయాలన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగించుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి వివిధ సమస్యలపై 10 దరఖాస్తులు వచ్చాయని వాటిని విచారించి పరిష్కరించనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పద్మావతి, ఆర్ఐ కిశోర్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

● పొన్నూరు టౌన్: మండల పరిధిలోని దొప్పలపూడిలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులో 11 అర్జీలు దాఖలైనట్లు తహసీల్దార్ జియావుల్ హక్ తెలిపారు. మ్యుటేషన్ కోసం 3 అర్జీలు, పాస్ పుస్తకాల కోసం 2, ఎఫ్‌లైన్ దరఖాస్తులు 3, అండంగల్ మార్పు కోసం 2, డిజిటల్ సిగ్నేచర్ కోసం 1 దరఖాస్తు అందాయి రెవెన్యూ సదస్సులో రెవెన్యూ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## డ్రెయిన్‌లపై ఆక్రమణలు తొలగించండి: కమిషనర్

తెనాలి, మారీసుపేట, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): డ్రెయిన్‌లపై ఆక్రమణలు వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న అధికారులను ఆదేశించారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డులో గురువారం జరుగుతున్న గ్యాంగ్ వర్క్‌ను క్షేత్రస్థాయిలో అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంలో డ్రెయిన్‌లు ఆక్రమణలకు గురికావడం గమనించి వాటిని తొలగించాలని శానిటరీ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పట్టణంలో 2వ డివిజన్‌లోని శానిటరీ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని మున్సిపల్ కమిషనర్ శేషన్న ఆకస్మిక తనిఖీచేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికుల రోజువారి మచ్చురు రిజిస్టర్‌ను పరిశీలించారు. పారిశుధ్య కార్మికుల హాజరు 100 శాతం ఉండేలా చూడాలని శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌కు సూచించారు. కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయండి

● పట్టణ, మండల టీడీపీ అధ్యక్షులు హరిప్రసాద్, కోటేశ్వరరావు

తెనాలి రూరల్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 22న గుంటూరు ఏటుకూరు రోడ్డులోని వివాహ కన్వెన్షన్ హాల్లో నిర్వహించనున్న ఉమ్మడి గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని టీడీపీ పట్టణ, మండల అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్, కేసన కోటేశ్వరరావులు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్, కోటేశ్వరరావులు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు ఆత్మీయ సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని గ్రాడ్యుయేట్‌లందరూ పాల్గొని తమ మద్దతును తెలపాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కృష్ణ, గుంటూరు జిల్లాల కూటమి అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేయనున్నారని రాబోయే ఎన్నికల్లో ఆయనను గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మహమ్మద్ ఖుద్దుస్, జె.మహేష్, ఎ.వెంకటేశ్వరరావు, టి.బ్రహ్మేశ్వరరావు, దివి అనిత, బి.అరుణ తదితరులు పాల్గొన్నారు.

### లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ర్యాలీ

కొల్లిపర, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తూములూరులో గురువారం వెలుగు, సెర్ప్, ఆర్‌వైఎస్‌ఎస్ సంస్థలు సంయుక్తంగా లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయాధికారి మాధవి మాట్లాడుతూ బాలికలను పురుషులతో సమానంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌చార్జిలు నాగజ్యోతి, సుధారాణి, ఎంటీ రాజకుమారి పాండురంగారావు, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## చందోలు-పొన్నూరు రహదారి పరిశీలన


చందోలు - పొన్నూరు రోడ్డును పరిశీలిస్తున్న ఈఎన్‌సీ నయిముల్లా తదితరులు

పొన్నూరు టౌన్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు పట్టణం నుంచి చందోలు వెళ్లే ప్రధాన రహదారిని గురువారం రోడ్లు - భవనాల శాఖ ఈఎన్‌సీ నయిముల్లా పరిశీలించారు. పొన్నూరు పట్టణం నుంచి చందోలు వరకు ఉన్న రహదారి ఐదు కిలో మీటర్ల మేర పూర్తిగా ధ్వంసమైంది. అయితే గత ఐదేళ్లుగా రహదారి నిర్మాణం కోసం పొన్నూరు - చందోలు ప్రాంతాల మధ్యలో ఉన్న గ్రామాల ప్రజలు పలుమార్లు పాలకులను వేడుకున్నప్పటికి వైసీపీ పాలకులు రహదారి నిర్మాణంపై దృష్టి సారించలేదు. ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్డీబీ నిధులతో మంజూరైన రహదారుల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ రహదారి ప్రస్తుత పరిస్థితిపై అంచనాలు వేసేందుకు రోడ్లు, భవనాల శాఖ ఇఎన్‌సి నయిముల్లా ఈ రహదారిపై పర్యటించి ప్రస్తుత పరిస్థితిని అంచనాలు వేశారు. రహదారిని పరిశీలించిన వారిలో రోడ్లు, భవనాల శాఖ ఎస్ఇ శ్రీరామమూర్తి, ఈఈలు శ్రీనివాస్, విశ్వనాథ్‌రెడ్డి, డీఈఈలు రాజేంద్ర నాయుడు, అరుణకుమారి, ఏఈ గోగినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 100 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ


విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్న శివారెడ్డి, శరత్‌బాబు తదితరులు

తెనాలి అర్బన్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): కాకుమాను శంకరుని 108వ వర్ధంతి పురస్కరించుకుని 100మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. బోసురోడ్డులోని శంకరుని ధర్మసత్రంలో గురువారం పేదలకు అన్నదానం చేశారు. విద్యారులు ఒక్కొక్కరికి రూ.2 వేలు ఉపకార వేతనాన్ని అందించారు. 600 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శారదాదేవి మాట్లాడుతూ, పట్టణంలోని కీలక ప్రాంతంలో రూ.కోట్ల విలువైన స్థలాన్ని సమాజం కోసం ఇవ్వడం మహత్తర నిర్ణయమన్నారు. వ్యవస్థాపక కుటుంబ సభ్యుడు కాకుమాను శరత్‌బాబు, ఈవో శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రత్యేక శిక్షణతో తీర్చిదిద్దుతాం

● కలెక్టర్ నాగలక్ష్మి


ప్రసంగిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, వేదికపై అధికారులు, ఉపాధ్యాయులు

పెదకాకాని, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను అన్నివిధాలా ప్రత్యేక శిక్షణతో తీర్చిదిద్దనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. పెదకాకాని మండలం వెనిగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం హైదరాబాదుకు చెందిన ఎడ్యుటెక్ కంపెనీ వే ఎక్స్‌ఎల్ వారి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పనిచేసే ఇన్నోవేషన్ ఫర్ అకడమిక్ ఎక్సలెన్స్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల్లో వ్యక్తిగత అభ్యసన లోపాలను గుర్తించి సరిచేసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ జగన్నాథ్ మాట్లాడుతూ ఈ సంస్థ అందిస్తున్న శిక్షణను ఉపయోగించుకొని వంద శాతం ఫలితాలు సాధించాలని హితవు పలికారు. వెనిగండ్ల, నారాకోడూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ఈ విద్యా సంవత్సరంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టడం జరిగిందని సంస్థ సీఈవో నవీన్ కుమార్, సంస్థ కో ఫౌండర్ పెమ్మసాని రమేష్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో కే శ్రీనివాసరావు, జిల్లా విద్యా శాఖ అధికారి సీవీ రేణుక విద్యార్థులు పాల్గొన్నారు.

### కార్యకర్తకు ఎమ్మెల్యే నివాళి

పొన్నూరు టౌన్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పచ్చల తాడిపర్రు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త డక్కుమళ్ల లూథర్ మృతదేహాన్ని గురువారం ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సందర్శించి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం లూథర్ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

### నిడుబ్రోలులో ఘనంగా సెమీ క్రిస్మస్


ఎమ్మెల్యే నరేంద్ర కుమార్‌కు ఆశీర్వచనాలు అందజేస్తున్న పాస్టర్లు

పొన్నూరు టౌన్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): నిడుబ్రోలు లూథరన్ దేవాలయం వద్ద గురువారం మెగా ఐక్య సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చల్లాపల్లి శోభరాజ్, కర్రా మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పాల్గొని క్రిస్మస్ సందేశం ఇచ్చారు.

## రీజనల్ మీట్‌లో ఆర్‌వీఐటీ విద్యార్థుల ప్రతిభ


ఇంటర్ పాలిటెక్నికల్ రీజనల్ మీట్‌లో విజయం సాధించిన ఆర్‌వీఐటీ క్రీడాకారులు

చేబ్రోలు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): 27వ ఇంటర్ పాలిటెక్నిక్ రీజనల్ మీట్‌లో వివిధ విభాగాల ఆటల పోటీల్లో ఆర్‌వీఐటీ క్రీడాకారులు ప్రతిభ చూపినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీధర్ తెలిపారు. గురువారం విద్యార్థుల అభినందన కార్యక్రమం కళాశాలలో జరిగింది. ఈ నెల 18 నుంచి నల్లపాడు, ఎంబీటీఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో రీజనల్ మీట్ జరిగినట్లు చెప్పారు. ఈ మీట్‌లో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాకు చెందిన పాలిటెక్నికల్ కళాశాల జట్లు కబడ్డీ విభాగంలో పోటీపడినట్లు వివరించారు. ఆర్‌వీఐటీ కళాశాల కబడ్డీ జట్టులో ప్రథమ స్థానంలో నిల్చి స్టేట్ మీట్‌కు అర్హత సాధించిందన్నారు. విశాఖపట్నంలో జనవరి 26న జరిగే స్టేట్ మీట్‌లో ఆర్‌వీఐటీ కళాశాల ప్రాతినిధ్యం వహించనున్నట్లు చెప్పారు.

## విద్యుత్ భారాన్ని తగ్గించాలంటూ సీపీఎం నాయకుల నిరసన

తెనాలి అర్బన్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రజలపై మోపిన విద్యుత్ భారాన్ని తగ్గించాలని సీపీఎం నాయకులు కె.బాబుప్రసాద్ కోరారు. పట్టణంలోని సుందరయ్య కాలనీలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ విధానాలకు నిరసనగా విద్యుత్ బిల్లును దహనం చేశారు. ఇచ్చిన మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలని, స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలంటూ కరపత్రాలను భావన్నారాయణ, రవికుమార్, యేసోబు పంపిణీ చేశారు.

## మహిళా సంక్షేమానికి వృత్తి విద్య దోహదం: తహసీల్దార్


మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్న సంస్థ సభ్యులు

తెనాలి అర్బన్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : మహిళల ఆర్థిక స్వావలంబనకు వృత్తి విద్యలు దోహదపడతాయని తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ చెప్పారు. రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంఠపురం ఆధ్వర్యంలో గురువారం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. హైదరాబాద్ బీజీఆర్ మైనింగ్ అండ్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సహకారంతో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, క్లబ్ ఆధ్వర్యంలో విస్తృత సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమిటీని అభినందించారు. రోటరీ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రాజెక్టు డైరెక్టర్ నల్లూరి వెంకటేశ్వరరావు, కార్యదర్శి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ది తెనాలి మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ నరసింహారావు

తెనాలి, మారీసుపేట, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ది తెనాలి మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ ఘంటా నరసింహారావు ఎన్నికయ్యారు. స్థానిక బోసురోడ్డులోని ఐఎంఏ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం ది తెనాలి మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా డాక్టర్‌లు ఘంటా నరసింహారావు, కె శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా కె శ్యాంప్రసాద్, సహాయ కార్యదర్శిగా జి కోటేశ్వర ప్రసాద్, కోశాధికారిగా కె శివరామ ప్రసాద్‌లు ఎన్నికయ్యారు. ఎలక్షన్ ఆఫీసర్‌లుగా డాక్టర్‌లు చందు సాంబశివుడు, ఎంవీ సత్యనారాయణ, వేమూరి శేషగిరిరావులు వ్యవహరించారు. కార్యక్రమంలో పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## ఫ్లాగ్ డే పండుగకు విరాళాల సేకరణ

తెనాలి అర్బన్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక కొత్తపేట మున్సిపల్ బాలురోన్నత పాఠశాల విద్యార్థులు ఫ్లాగ్ డే పండుగకు విరాళాలు సేకరించారు. ఎన్‌సీసీ క్యాడెట్లు పట్టణంలో పలు ప్రాంతాలలో పర్యటించి సేకరించిన రూ.5308 నగదు మొత్తాన్ని హెచ్‌ఎం మౌలాబీకి గురువారం అందజేశారు. నేషనల్ ఫౌండేషన్ ఫర్ కమ్యూనల్ హార్మోని వీక్‌లో భాగంగా సేకరించిన విరాళాన్ని కల్నల్ ఎ.ఉదయకుమార్ సూచనల మేరకు సుబేదార్ అవతార్‌సింగ్‌కు హెచ్‌ఎం అందించారు. అనాథలు, నిరుపేద పిల్లల సంక్షేమం కోసం ఈ విరాళాలు నేషనల్ కౌన్సిల్ ఫర్ కమ్యూనల్ హార్మోని సంస్థ వినియోగిస్తుందన్నారు.

